


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 341 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు మంగళవారం 11 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :341 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE TUE 11 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# 2027 నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం

- ఏలూరు జిల్లా కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం
- కొత్త పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ రికార్డుల తప్పులను సరిదిద్దుతామని వెల్లడి
- బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్‌తో పటిష్టమైన భద్రతా ఫీచర్లతో కొత్త పాస్‌బుక్కులు
- రెవెన్యూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని స్పష్టం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, 2027 నాటికి భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కూడిన పట్టాదారు పాస్‌బుక్కులను రైతులకు, భూ యజమానులకు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే తమ కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని ఆయన పునరుద్ఘాటించారు. సోమవారం ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండిలో జరిగిన 'మీ భూమి--మీ హక్కు' పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లజర్ల దుర్గాభవాని అనే మహిళా రైతుకు అధికారిక చిహ్నంతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ను అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వం బుల్లెట్ వేగంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు కేటాయించిన

- మిగతా 2లో



## దైవ నామాలను అపహాస్యం చేయొద్దు

- గోవింద నామాలను పేరడీ చేయడంపై పవన్ కల్యాణ్ ఆగ్రహం
- నెల్లూరులో ఓ పార్టీ చర్యను తీవ్రంగా ఖండించిన జనసేనాని
- భక్తుల మనోభావాలను కించపరిచే కుట్రపూరిత చర్యగా అభివర్ణన
- ఈ ఘటనపై చట్టపరంగా ముందుకెళ్లాలని పార్టీ నేతలకు ఆదేశం
- దైవ నామాలను అపహాస్యం కోసం వాడొద్దని హితవు

పెన్ పవర్ డెస్క్:దైవ నామాలను, భక్తి గీతాలను రాజకీయ ప్రయోజనాల కోసం పేరడీలుగా మార్చి అపహాస్యం చేయడాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు.

- మిగతా 2లో

## ఆగస్టు 17 నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు...

### ఈసారి కూడా వైసీపీ గైర్హాజరు?




- ఆగస్ట్ 17 నుంచి ఏపీ శాసనసభ వర్షాకాల సమావేశాలు
- ప్రతిపక్ష హోదా ఇవ్వనందున అసెంబ్లీకి దూరంగా ఉండనున్న వైసీపీ
- శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరుకానున్న విపక్షం
- మండలిలో మెగా డీఎస్సీ అక్రమాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వ్యూహం
- హైకోర్టులో విచారణ దశలో ప్రతిపక్ష హోదా అంశం

- మిగతా 2లో

## 22-ఏ సమస్యకు తక్షణ పరిష్కారం.. 830 కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఊరట

- కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 22-ఏ జాబితాలో భూములపై రైతులు, మాజీ సైనికుల ఫిర్యాదు
- జాబితా నుంచి భూములను తొలగించాలని కలెక్టర్‌కు తక్షణ ఆదేశం
- 830 కుటుంబాలకు చెందిన 2,745 ఎకరాలకు విముక్తి
- లబ్ధిదారులకు 1-బి అడంగల్ పత్రాలు అందజేసిన ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న తీవ్రమైన భూ సమస్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణ పరిష్కారం చూపారు. సోమవారం ఆయన ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం పరిధిలోని కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు'

- మిగతా 2లో


## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ నిరసన దీక్షలు
- తాడిపత్రికి వెళుతున్న పెద్దిరెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డిలను అడ్డుకున్న పోలీసులు
- ఇద్దరినీ అదుపులోకి తీసుకుని అనంతపురంకు తరలించిన పోలీసులు



పెన్ పవర్ డెస్క్:డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నిరసన ర్యాలీలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నిరసనల్లో పాల్గొనేందుకు అనంతపురం జిల్లా తాడిపత్రికి వెళ్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆ పార్టీ జిల్లా

- మిగతా 2లో



## కొలంబియాలో భారీ భూకంపం.. రిక్టర్ స్కేల్‌పై 7.4 తీవ్రత నమోదు.. 20 మంది మృతి

పెన్ పవర్ డెస్క్: కొలంబియాలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.4గా నమోదు అయ్యింది. ఈ ఘటనలో కనీసం 20 మరణించగా.. పలువురు భవన శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు తెలిపారు. యూఎస్ జియోలాజికల్ సర్వే

- మిగతా 2లో

## తెలుగు అమ్మాయిలతో స్కెచ్.. ఢిల్లీ కేంద్రంగా భారీ మోసం గుట్టురట్టు!




- ఢిల్లీలోని ఫేక్ కాల్ సెంటర్లపై తెలంగాణ సైబర్ బ్యూరో దాడులు
- తెలుగు మాట్లాడే యువతులనే టెలీకాలర్లుగా నియమించుకున్న కేటుగాళ్లు
- లోన్ల పేరుతో మోసం, 21 మంది యువతులతో పాటు వ్యక్తి అరెస్టు
- ప్రధాన సూత్రధారులు పరారీ, కొనసాగుతున్న దర్యాప్తు

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మూడు మోసపూరిత కాల్ సెంటర్లపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. బజాజ్ ఫైనాన్స్ పేరుతో రుణాలు ఇస్తామని నమ్మించి మోసాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు సంబంధించి 22 మందిని

- మిగతా 2లో



## ఝార్ఖండ్‌లో టెన్షన్.. బారికేడ్లు బద్దలుకొట్టిన విద్యార్థులు.. వాటర్ కేనన్‌ల ప్రయోగం

- ఝార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తం
- బారికేడ్లు దాటి అసెంబ్లీ వైపు విద్యార్థుల మార్చ్
- అడ్డుకునేందుకు వాటర్ కేనన్లు ప్రయోగించిన పోలీసులు
- పేపర్ లీక్‌లపై సీబీఐ దర్యాప్తు కోరుతున్న విద్యార్థులు
- 13 పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:ఉద్యోగ నియామక పరీక్షల్లో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఝార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తంగా మారింది. రాంచీలో అసెంబ్లీ వైపు వెళ్లేందుకు విద్యార్థులు బారికేడ్లను దాటడంతో పోలీసులు వాటర్ కేనన్లు ప్రయోగించారు. అయినా కొందరు విద్యార్థులు నృత్యాలు చేస్తూ ముందుకు కదలడం వీడియోల్లో కనిపించింది. నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్‌లతో తమ భవిష్యత్తు దెబ్బతింటోందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ సోమవారం వేలాది మంది రాంచీకి తరలివచ్చారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రైళ్లు, బస్సులు, ఇతర వాహనాల్లో రాజధానికి చేరుకున్నారు.అసెంబ్లీ ముట్టడికి బయలుదేరే ముందు విద్యార్థి నేత దేవేంద్ర మహతో కీలక సూచన చేశారు. పోలీసులు అడ్డుకున్నప్పుడు వారితో వాగ్వాదానికి దిగొద్దని కోరారు. క్రమశిక్షణతో మరో మార్గం ద్వారా

- మిగతా 2లో




## పన్నెండేళ్లలో రూ.10 లక్షల కోట్ల కార్పోరేట్ రుణాలు మాఫీ

పెన్ పవర్ డెస్క్:కార్పోరేట్ రుణాలు అంటే తెలిసే ఉంటుంది. పెద్దపెద్ద ప్రైవేటు కంపెనీలకు బ్యాంకులు ఇచ్చిన రుణాలు. గత పన్నెండేళ్లలో బ్యాంకులు మాఫీ చేసిన కార్పోరేట్ రుణాలు 9 లక్షల 95 వేల కోట్ల రూపాయలు. అంటే దాదాపు పది లక్షల కోట్లు. కార్పోరేట్ లోన్స్ రైట్ ఆఫ్ లెక్కలు కేంద్ర ప్రభుత్వం 2026 ఆగస్టు 10న పార్లమెంటుకు తెలిపింది. కార్పోరేట్ రుణాలు మాఫీపై మాట్లాడుతూ.. పూర్తిగా రద్దు చేసినట్లు కాదని..

- మిగతా 2లో

## పన్నుల బిల్లుకు పార్లమెంట్ ఆమోదం..

### యూపీఐ ఛార్జీలపై నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన

- పన్నుల సవరణ బిల్లు 2026కు పార్లమెంట్ ఆమోదం
- యూపీఐ లావాదేవీలపై వినియోగదారులకు ఛార్జీలు లేవని నిర్మలా సీతారామన్ స్పష్టీకరణ
- మర్చంట్ డిస్కౌంట్ రేట్‌పై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదన్న కేంద్రం
- భవిష్యత్తులో ఛార్జీలు వచ్చినా వ్యాపారులకే, అదీ పెద్ద లావాదేవీలకే వర్తింపు
- రోజువారీ కొనుగోళ్లు 90 శాతం ఉచితంగానే కొనసాగుతాయని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై వినియోగదారు లకు ఎటువంటి ఛార్జీలు లేదా పన్నులు విధించే ఉద్దేశం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో స్పష్టం చేశారు. పన్నుల, ఇతర చట్టాల (సవరణ) బిల్లు 2026కు పార్లమెంట్ ఆమోదం

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# జగన్ వర్సెస్ పవన్... ఎపుడు ఎక్కడ ?

ఏపీ రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే కూటమిలో పెద్దన్న అయిన టీడీపీతోనే వైసీపీ ఢీ కొడుతోంది. అందులో రెండవ పెద్ద పార్టీ మిత్రపక్షంగా ఉన్న జనసేన ఊరు తలవడం లేదు, ఇక బీజేపీ గురించి వైసీపీ పెద్దగా ఎపుడూ మాట్లాడింది లేదు, విమర్శలు చేసింది లేదు అనే అంటారు. మరి వైసీపీ ఈ రకంగా వ్యూహ రచన చేయడం వెనక కారణాలు ఏమిటి అన్న చర్చ సాగుతోంది. నిజానికి వైసీపీని కూటమిలోని మూడు పార్టీలూ కలసి కట్టుగా ఓడించాయి. ఏదైనా విమర్శ చేయాల్సి వస్తే మూడు పార్టీలూ గట్టిగానే చేస్తాయి. ఏ మాత్రం స్పేర్ చేయవు కూడా. కానీ వైసీపీ మాత్రం కూటమిలోని పార్టీలను ఎంచుకుని మరీ తమ రాజకీయ విమర్శలకు పదును పెడుతోంది.

**జనసేనతో ఎందుకలా :**

ఇక జనసేన విషయానికి వస్తే ఎందుకో వైసీపీ ఈ మధ్య పెద్దగా స్పందించడం లేదు. బహుశా 2024 కి ముందు అధికారంలో ఉన్నపుడు పవన్ ని గట్టిగా టార్గెట్ చేసి ఆ సామాజిక వర్గం ఆగ్రహానికి గురి అయ్యామన్న ముందు జాగ్రత్త కాబోలు అని అంటున్నారు. అంతే కాదు ప్రభుత్వంలో పెద్దన్నగా టీడీపీ ఉందని ఆ పార్టీ నిర్ణయాలే అమలు అవుతున్నాయని అందువల్ల జనసేనను ఊరకే అని నాలుగు తిని ఆ పార్టీతో పెట్టుకోవడం ఎందుకొచ్చినది అన్న రాజకీయ తెలివిడితో కూడా ఈ విధంగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు.

**వారి మంత్రుల మీద :**

అంతే కాదు జనసేన మంత్రుల శాఖ మీద కూడా వైసీపీ ఇప్పటిదాకా విమర్శలు చేసింది లేదు, పవన్ చేతిలో అయిదు శాఖలు ఉన్నాయి. అలాగే నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా కీలక శాఖలనే చూస్తున్నారు. అయితే వైసీపీ మాత్రం ఈ శాఖల జోలికి ఏ మాత్రం పోవడం లేదు, మరో వైపు ఈ శాఖలలో ఆ మంత్రులు బాగానే పనిచేస్తున్నారు అని అంటున్నారు. దాంతో కూడా జనసేన వైపే వైసీపీ చూడడం లేదని అంటోంది. అదే ఏ చిన్న తప్పు జరిగినా టీడీపీ మంత్రుల శాఖల మీద మాత్రం రాజకీయ రాద్ధాంతం చేస్తోంది అని గుర్తు చేస్తున్నారు. అంటే వైసీపీ ఒక వైపే చూస్తోంది అని అంటున్నారు.

**వ్యూహాత్మకంగానే :**

జనసేనను వైసీపీ ఈ విధంగా పక్కన పెట్టడం వెనక రాజకీయ వ్యూహాలే ఉన్నాయని అంటున్నారు. 2024 ఎన్నికలు వేరు, 2029 ఎన్నికలు వేరు అని అంటున్నారు. రాజకీయాల్లో ఎపుడేమి జరుగుతుందో ఎవరికీ తెలియదు అని అంటారు. అందువల్ల తమ శాశ్వత ప్రత్యర్థిగా టీడీపీనే వైసీపీ ఎంచుకుంది అని అంటున్నారు. టీడీపీ అంటే ఒంటి కాలు మీద వైసీపీ లేస్తుంది. మిగిలిన కూటమి పార్టీల మీద ఆ స్పీడ్ అసలు చూపించడం లేదు అంటే అది పక్కా రాజకీయ ఎత్తుగడగానే చూస్తున్నారు. గతంలో వైసీపీ ఈ విధంగా వ్యవహరించలేదు అని కూడా అంటున్నారు. ఒకేసారి ఒకరిని మించి ఎక్కువ మంది ప్రత్యర్థులను తయారు చేసుకుని వారందరినీ అనేస్తూ వారి నుంచి వచ్చే విమర్శల జడివానలో తడిసిపోతూ ఉక్కిరిబిక్కిరి అయ్యేదని చెబుతున్నారు.

**ఇప్పట్లో ఉందా లేదా :**

ఈ క్రమంలో జగన్ ఎక్కడికి బహిరంగ సభలు నిర్వహించినా లేదా పర్యటనలు చేసినా మీడియా మీటింగ్స్ పెట్టినా చంద్రబాబు లోకేష్ ల మీదనే గట్టిగా ఫోకస్ పెడుతున్నారు. గతంలో మాదిరిగా పవన్ ని దత్తపుత్రుడు ట్యాగ్ పెట్టి విమర్శలు అయితే చేయడం లేదు, మరి జగన్ ఒకటి అంటే అటు నుంచి కూడా రీ సౌండ్ వస్తుంది. అలా జగన్ వర్సెస్ పవన్ అన్నట్లుగా ఏపీ రాజకీయం హీటెక్కడం ఖాయం. కానీ అది మాత్రం ఇటీవల కాలంలో జరగడం లేదు, ఇంతకీ అలాంటి సందర్భం వస్తుందా లేదా ఇక వైసీపీ కొత్త వ్యూహాలలో భాగంగా ఇదంతా అలా సాగిపోతుందా అంటే వేచి చూడాల్సిందే అని అంటున్నారు.

# 2027 నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

భూములను సెక్షన్ 22–ఏ పరిధిలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే, తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించి వారికి పట్టాలు అందించిందని గుర్తుచేశారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు**

2019–2024 మధ్య గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం రెవెన్యూ రికార్డులను తీవ్రంగా దెబ్బతీసిందని చంద్రబాబు ఆరోపించారు. భూములు, ఆస్తులను డిజిటల్‌గా 22–ఏ పరిధిలోకి తెచ్చి వివాదాలు సృష్టించారని మండిపడ్డారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూ సమస్యలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో భూ రికార్డులను శుభ్రపరిచి, క్రమబద్ధీకరించేందుకు 'రెవెన్యూ రికార్డ్స్ రిఫార్మ్స్ 2026'ను ప్రవేశపెట్టినట్లు వివరించారు.

**పటిష్ఠ భద్రతతో కొత్త పాస్‌బుక్కులు**

కొత్తగా జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌బుక్కులలో కరెన్సీ నోట్లకు వినియోగించే తరహాలోనే పటిష్ఠమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని సీఎం తెలిపారు. ఆస్తుల వివరాలను మార్చేందుకు వీలులేకుండా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని, దీనికి అదనంగా క్యూఆర్ కోడ్ వంటి సాంకేతిక భద్రతా ఫీచర్లను పొందుపరిచామన్నారు. రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహిస్తూ, వారి ఈ–కేవైసీ తీసుకున్నాకే గ్రామసభలు పెట్టి పారదర్శకంగా పాస్‌బుక్కులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 32.22 లక్షల పట్టాదారు పాస్‌బుక్కులు రైతులకు, భూ యజమానులకు అందజేశామని, రాబోయే ఏడు నెలల్లో 9,365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్‌బుక్కులు జారీ చేస్తామని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 41,000 ఎకరాలకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించడం ద్వారా 1.27 లక్షల మంది రైతులకు, పరిశ్రమలకు, ప్రజలకు లబ్ధి చేకూర్చామన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిబంధనలు ఉల్లంఘిస్తే వారు సొంత పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని గుంటూరు ఘటనను ఉదాహరణగా చూపిస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేసి, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు.

# దైవ నామాలను అపహాస్యం చేయొద్దు

- మొదటి పేజి తరువాయి

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర నామాలను కించపరచడం దారుణమని ఆయన పేర్కొన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నెల్లూరు నగరంలో చోటుచేసుకున్న ఓ ఘటనను ఆయన ప్రస్తావించారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ రాజకీయ పార్టీ, తమ కార్యక్రమాల్లో పవిత్రమైన గోవింద నామాలను పేరడీగా వాడుకోవడం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని అన్నారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారి తీరు ధార్మిక విశ్వాసాలకు విఘాతం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం అపహాస్యం చేయడమే కాదని, మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే కుట్రపూరిత ఆలోచన అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ధార్మిక విశ్వాసాలతో ముడిపడిన అంశాలను చులకన చేసే ఇలాంటి చర్యలను సహించకూడదని స్పష్టం చేశారు.

రాజకీయాలతో సంబంధం లేకుండా ఎవరూ కూడా దైవ నామాలు, మంత్రాలు, స్తోత్రాలను అపహాస్యం చేసేందుకు వినియోగించవద్దని ఆయన హితవు పలికారు. భక్తికి సంబంధించిన పవిత్రమైన విషయాలను గౌరవించడం అందరి బాధ్యత అని ఆయన సూచించారు. ఈ మేరకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

# ఆగస్టు 17 నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు...

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ఆగస్ట్ 17 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే, ప్రతిపక్ష హోదా వివాదం నేపథ్యంలో ఈ సమావేశాలకు దూరంగా ఉండాలని వైసీపీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. నోటిఫికేషన్ ప్రకా రం, ఆగస్ట్ 17న ఉదయం 9 గంటలకు శాసనసభ, ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకే పరిమితమైన వైసీపీకి ప్రతిపక్ష నేత (ఎల్ఓపీ) హోదా ఇచ్చేందుకు ప్రభుత్వం నిరాకరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తమ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఎల్ఓపీ హోదా కల్పించనంత వరకు అసెంబ్లీకి హాజరయ్యే ప్రసక్తే లేదని ఆ పార్టీ ఇప్పటికే స్పష్టం చేసింది. ప్రజల గొంతుకను బలంగా వినిపించాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించకపోవడం వారి అవివేకమే అవుతుందని జగన్ గతంలో వ్యాఖ్యానించారు. ఈ హోదాకు సంబంధించిన అంశం ప్రస్తుతం హైకోర్టులో విచారణ దశలో ఉంది. అయితే, అసెంబ్లీకి దూరంగా ఉన్నప్పటికీ శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరు కావాలని వైసీపీ నిర్ణయించింది. మండలిలో తమకు పూర్తి మెజారిటీ ఉండటంతో, వివిధ ప్రజా సమస్యలపై ఎన్డీఏ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా, మెగా డీఎస్సీ–2025లో చోటుచేసుకున్నాయని ఆరోపిస్తున్న అక్రమాలపై మండలిలో గళం విప్పనుంది.

ఈ అంశంపై తక్షణమే సీబీఐ విచారణ జరపాలని, పారదర్శక దర్యాప్తు కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. అయితే, తాము డీఎస్సీ పరీక్షను రద్దు చేయాలని గానీ, ఇప్పటికే నియామకమైన అభ్యర్థులను తొలగించాలని గానీ కోరడం లేదని వైసీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. దీంతో ఈ వర్షాకాల సమావేశాలు వాడివేడిగా జరిగే అవకాశం కనిపిస్తోంది.

# 22-ఏ సమస్యకు తక్షణ పరిష్కారం.. 830 కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఊరట

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమం కోసం విచ్చేశారు. ఈ సందర్భంగా, తమ భూములు 22–ఏ నిషేధిత జాబితాలో చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు, మాజీ సైనికులు సీఎం దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే ఆ జాబితా నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, సోమవారం కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమకు హక్కుగా సంక్రమించిన భూములను 22–ఏ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు చేసుకోలేక, అమ్ముకోలేక తీవ్రంగా నష్టపోతున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న చంద్రబాబు, ప్రజలకు మేలు చేసేలా అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు.

సీఎం ఆదేశాలతో ఉనికిలి, కలిదిండి, వైవాక గ్రామాలకు చెందిన 830 కుటుంబాలకు భారీ ఊరట లభించింది. వారికి సంబంధించిన 2,745 ఎకరాల భూములను 22–ఏ జాబితా నుంచి తొలగించే

ప్రక్రియకు మార్గం సుగమమైంది. డీనోటిఫికేషన్ అధికారాలను ఆర్డీఓకు కల్పించాలని కూడా ఈ సందర్భంగా సీఎం సూచించారు. అనంతరం, సమస్య పరిష్కారానికి గుర్తుగా లబ్ధిదారులకు 1–బి అడంగల్ ప్రతులను చంద్రబాబు స్వయంగా అందజేశారు. దశాబ్దాలుగా నలుగుతున్న తమ సమస్యకు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు వెంటనే పరిష్కారం చూపడంతో రైతులు, బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొలంబియాలో భారీ భూకంపం.. రిక్టర్ స్కేల్‌పై 7.4 తీవ్రత నమోదు.. 20 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

ప్రకారం.. సోమవారం (ఆగస్ట్ 10) కొలంబియా రాజధాని బొగోటాకు పశ్చిమాన దాదాపు 250 మైళ్ల (400 కిలోమీటర్ల) దూరంలో ఉన్న శాన్ జోస్ డెల్ పాల్మార్ అనే గ్రామంలో ఈ భారీ భూకంపం సంభవించింది. ఈ భూకంప కేంద్రం భూమికి 107 కిలోమీటర్ల లోతులో కేంద్రీకృతమై ఉన్నట్లు తెలిపింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురై ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. శక్తివంతమైన ప్రకంపనల ధాటికి పలు చోట్ల భారీ భవనాలు నేలమట్టమయ్యాయి. దీంతో పలువురు శిథిలాల కింద ప్రజలు చిక్కుకుపోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అత్యవసర సహాయక బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ప్రజలను భూకంప ప్రభావిత ప్రాంతాలను నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

ఈ ఘటనలో ఇప్పటి వరకు 20 మందికి పైగా మరణించగా.. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ భూకంప ప్రభావం కొలంబియా పొరుగు దేశమైన ఈక్వెడార్‌లో కూడా కనిపించింది. ఈక్వెడార్ లో కూడా పలు ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది.

# ఝార్ఖండ్‌లో టెన్షన్.. బారికేడ్లు బద్దలుకొట్టిన విద్యార్థులు.. వాటర్ కేనన్‌ల ప్రయోగం

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీకి చేరేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల మార్చ్ నేపథ్యంలో రాంచీలో పోలీసులు భారీగా మోహరించారు. ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. జిల్లా సరిహద్దులు, ప్రధాన రహదారులు, హైవేలపై బస్సులు, ప్రైవేటు వాహనాలను తనిఖీ చేశారు. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు. రాంచీలో చాలా పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు.

**16 రోజులుగా ఆందోళన**

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఝార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నిర్వహించిన నియామక పరీక్షల్లో పేపర్ లీక్‌లు, అక్రమాలు జరిగాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. 13 పరీక్షలను రద్దు చేసి సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంతో ఇప్పటికే ఆరు దఫాలుగా చర్చలు జరిగినా పరిష్కారం కాలేదు. తమ డిమాండ్లలో 98 శాతం అంగీకరించామని ప్రభుత్వం చెబుతోంది. అయితే 13 పరీక్షల్లో కేవలం మూడింటినే రద్దు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని విద్యార్థులు అంటున్నారు. ఆందోళనలో భాగంగా ఆరుగురు విద్యార్థులు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

# పన్నెండేళ్లలో రూ.10 లక్షల కోట్ల కార్పోరేట్ రుణాలు మాఫీ

- మొదటి పేజి తరువాయి

రికవరీ కొనసాగుతుందని పేర్కొంది. 2018–19లో అత్యధికంగా లక్షా 48 వేల 753 కోట్ల రుణాలను మాఫీ చేసినట్లు తెలిపింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి 20 వేల 485 కోట్ల రూపాయలు మాఫీ చేసినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ రాతపూర్వకంగా పార్లమెంటుకు తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం.. పెద్ద పరిశ్రమలకు ఔట్ స్టాండింగ్ లోన్లు 2025 ఆర్థిక సంవత్సరానికి 63 లక్షల19 వేల 57 కోట్ల రూపాయలు ఉండగా.. 2026 ఆర్థిక సంవత్సరానికి 69 లక్షల 21 వేల 734 కోట్ల రూపాయలకు పెరిగినట్లు తెలిపారు. మాఫీ అనేది అకౌంటింగ్ ప్రొసీజర్ మాత్రమేనని.. రుణ గ్రహీత కంపెనీలకు అది ఎలాంటి ఉపశమనం కాదని పేర్కొన్నారు. కార్పోరేట్ లోన్ల విషయంలో ఎన్డీఏ ప్రభుత్వంపై ఇప్పటికే విమర్శలు వస్తూనే ఉన్నాయి. మోదీ పగ్గాలు చేపట్టాక కార్పోరేట్ రుణాల మాఫీ ఎక్కువగా ఉందని పలు మార్లు ప్రతిపక్షాలు విమర్శలు చేసిన విషయం గమనార్హం. సామాన్యుల లోన్ల విషయంలో ముక్కు పిండి వసూళ్లు చేసే బ్యాంకులు.. కార్పోరేట్ల విషయంలో ఎందుకు ఉదాసీనత వహిస్తున్నాయనే ప్రశ్నలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి.

# పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిలను పోలీసులు ముచ్చుకోట వద్ద అడ్డుకున్నారు. తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతి లేదని వీరికి పోలీసులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో, పోలీసుల తీరును నిరసిస్తూ వైసీపీ నేతలు అక్కడే బైఠాయించారు. దీంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంత వెంకటరామిరెడ్డిలను అదుపులోకి తీసుకుని పోలీసులు... వారిని అక్కడి నుంచి అనంతపురంకు తరలించారు.

# తెలుగు అమ్మాయిలతో స్కెచ్.. ఢిల్లీ కేంద్రంగా భారీ మోసం గుట్టురట్టు!

- మొదటి పేజి తరువాయి

అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 21 మంది తెలుగు యువతులు, ఒక బ్యాంకు ఖాతాదారుడు ఉన్నారు.

గత 18 నెలలుగా ఈ ముఠా చురుకుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బజాజ్ ఫైనాన్స్ ప్రతినిధులుగా ఫోన్లు చేసి, ఆకర్షణీయమైన రుణాలను ఆమోదించినట్లు నమ్మించేవారు. ఆ తర్వాత ప్రాసెసింగ్ ఫీజులు, వెరిఫికేషన్ చార్జీలు, డాక్యుమెంటేషన్, ఇన్సూరెన్స్ వంటి పేర్లతో బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసేవారు. ఈ మోసాలకు పాల్పడేందుకు నిర్వాహకులు ప్రత్యేకంగా తెలుగు మాట్లాడే యువతులనే నియమించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తెలంగాణలోని జగిత్యాల జిల్లా కోరుట్ల, హైదరాబాద్‌లోని సైదాబాద్, బోరబండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల నుంచి యువతులను టెలీకాలర్లుగా రిక్రూట్ చేసుకున్నారు. లలిత్ సింగ్, కుల్దీప్ సింగ్, అనిల్ అనే ముగ్గురు వ్యక్తులు ఢిల్లీలోని శివ మార్కెట్ కేంద్రంగా ఈ కాల్ సెంటర్లను నడిపిస్తున్నారని, ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ముఠాకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 22 సైబర్ క్రైమ్ కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఆపరేషన్ సందర్భంగా 23 మొబైల్ ఫోన్లు, రెండు బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన యువతుల వయసు 20 నుంచి 42 ఏళ్ల మధ్య ఉంది. పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారుల కోసం గాలింపు ముమ్మరం చేశామని, మనీ ట్రయల్‌పై దృష్టి సారించి మోసం పూర్తి స్థాయిని అంచనా వేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# పన్నుల బిల్లుకు పార్లమెంట్ ఆమోదం.. యూపీఐ ఛార్జీలపై నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన

- మొదటి పేజి తరువాయి

తెలిపిన సందర్భంగా ఆమె ఈ కీలక ప్రకటన చేశారు.

గత వారం లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లును, సోమవారం రాజ్యసభ సైతం మూజువాణి ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టంలోని సెక్షన్ 10ఏకు చేసిన సవరణ కేవలం వెసులుబాటు కల్పించే నిబంధన మాత్రమేనని వివరించారు. ఈ సవరణ ద్వారా యూపీఐ వినియోగదారులపై ఎటువంటి లావాదేవీ ఛార్జీలు లేదా పన్నులు విధించడం లేదని ఆమె సభకు విస్పష్టంగా తెలిపారు. మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధింపుపై వెలువడుతున్న ఊహాగానాలపై కూడా ఆమె స్పష్టతనిచ్చారు. పార్లమెంట్ ఆమోదం అనంతరం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) స్టీరింగ్ కమిటీ దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుందని, ప్రస్తుతం ఎటువంటి ఎండీఆర్ ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేయలేదని వెల్లడించారు. భవిష్యత్తులో ఒకవేళ ఎండీఆర్‌ను ప్రవేశపెట్టినా, అది కేవలం నిర్దిష్ట పరిమితికి మించిన అధిక విలువ గల వ్యాపార లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుందని ఆర్థిక శాఖ గతంలోనే స్పష్టం చేసింది. పాలు, కూరగాయలు, కిరాణా వంటి 90 శాతానికి పైగా రోజువారీ కొనుగోళ్లు వ్యాపారులకు కూడా ఉచితంగానే అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. 2016లో ప్రారంభమైన యూపీఐ, 2020 జనవరి నుంచి ఉచిత సేవలను అందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రియల్–టైమ్ చెల్లింపు వ్యవస్థగా అవతరించింది.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కలసిన డాక్టర్ స్వర్ణ గీత

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 10**

రాష్ట్ర ముఖ్యమంత్రి , తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడును డాక్టర్ స్వర్ణ గీత కలుసుకున్నారు. అమరావతిలో జరుగుతున్న యూనిట్ ఇన్చార్జిల శిక్షణా తరగతుల సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గీతతో ఆప్యాయంగా మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.



పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే పోలీసుల లక్ష్యం

## అద్దంకి 'మీకోసం' కార్యక్రమానికి విశేష స్పందన.. 64 ఫిర్యాదుల స్వీకరణ.

## నేరాల నియంత్రణ, భద్రతపై దర్శి సబ్ డివిజన్ అధికారులకు ఎస్పీ దిశానిర్దేశం.





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 10:**

ప్రజా ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం చూపించాలనే ప్రధాన లక్ష్యంతో ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అద్దంకి పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రమైన ఒంగోలుకు దూర ప్రాంతాల నుంచి వచ్చే వృద్ధులు, మహిళల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. అద్దంకి, దాని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి జిల్లా ఎస్పీ స్వయంగా 64 ఫిర్యాదులను స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, భూ, ఆస్తి వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం పారదర్శకంగా సమగ్ర విచారణ జరిపి తక్షణ న్యాయం అందించాలని, తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో పంపాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు.

**నేరాల నియంత్రణపై సమగ్ర సమీక్ష..**

దర్శి సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణపై ఎస్పీ హర్షవర్ధన్ రాజు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విచారణలో ఉన్న కేసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లను ఎక్కడా పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్తికి సంబంధించిన నేరాల్లో నిందితులను పట్టుకునేందుకు, చోరీకి గురైన సొత్తును రాబట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిఘా నేత్రాల (డ్రోన్ల) ద్వారా అసాంఘిక కార్యకలాపాలను గుర్తించి అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేశారు.

**సంచార నిబంధనలు, గంజాయిపై నిఘా..**

రోడ్డు ప్రమాదాల నివారణకు మలుపుల వద్ద ప్రత్యేక అద్దాలను ఏర్పాటు చేయాలని, వాహనదారులు విధిగా శిరస్త్రాణం (హెల్మెట్), సీటు బెల్టు ధరించేలా చూడాలని ఎస్పీ సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పాత నేరస్తులను బైండోవర్ చేయాలన్నారు. మండలాల్లో ఏర్పాటు చేసిన ప్రచార ధ్వని వ్యవస్థ (పబ్లిక్ అడ్రస్ సిస్టమ్) ద్వారా సైబర్ నేరాలు, మహిళల భద్రత, చట్టాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం అద్దంకి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో దర్శి సబ్ డివిజన్ పోలీసు అధికారి బాలమురళీకృష్ణ, ఎస్బీ నిఘా అధికారి శ్రీనివాసరావు, నేర పరిశోధన అధికారి దేవప్రభాకర్, అద్దంకి పట్టణ సీఐ సుబ్బరాజు, అద్దంకి గ్రామీణ సీఐ మల్లికార్జున రావు, సంతమాగులూరు సీఐ శేషగిరిరావు, దర్శి సీఐ రామారావు, దర్శి సబ్ డివిజన్ పరిధిలోని స్టేషన్ల అధికారులు (ఎస్సైలు), పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పొగాకు రైతుల్ని ఆదుకోవాల్సిన సమయం ఇదే!

## కనీస మద్దతు ధరతోనే కొనుగోళ్లు జరగాలి: మంత్రి గొట్టిపాటి

## ఒప్పందాలు ఉల్లంఘిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవు

**అమరావతి,అద్దంకి ఆర్.సి (పెన్ పవర్) ఆగస్టు 10:**






పొగాకు రైతులకు కనీస మద్దతు ధర దక్కే విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కొనుగోలు వ్యాపారులు, వాణిజ్య సంస్థలు, పొగాకు బోర్డు అధికారులదేనని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గుంటూరులోని పొగాకు బోర్డు కార్యాలయంలో వ్యాపారులు, రైతులతో సోమవారం ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కనీస మద్దతు ధరతోనే రైతుల నుంచి కొనుగోళ్లు చేయాలని తేల్చిచెప్పారు.

**కొనుగోలు సంస్థల తీరుపై ఆగ్రహం..**

పొగాకు వ్యాపారులు నాలుగు సంవత్సరాలుగా విశేషంగా లాభాలు ఆర్జించారని మంత్రి గుర్తుచేశారు. రైతులు నష్టాల్లో ఉన్న ఈ ఒక్క సంవత్సరం వారిని ఆదుకోవడానికి వ్యాపారులు ముందుకు రాకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రుల సమక్షంలో జరిగిన కనీస మద్దతు ధరల ఒప్పందాలను వ్యాపారులు ఉల్లంఘిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ ఏడాది నాలుగు రకాల పొగాకుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు నిర్ణయించాయని, ఆ నిర్ణీత ధరలకే రైతుల నుంచి ఎందుకు కొనుగోళ్లు చేయడం లేదని వ్యాపారులతో పాటు కొనుగోలు సంస్థలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మద్దతు ధరల ఒప్పందాలను అమలు చేయాల్సిన పూర్తి బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.

**రైతులకు ప్రోత్సాహకాలు, రుణ సౌకర్యం..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కిలో పొగాకుకు పది రూపాయల వంతున ప్రోత్సాహకం అందిస్తోందని మంత్రి వివరించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకు యాభై వేల రూపాయల వరకు రెండు సంవత్సరాల పాటు వడ్డీ లేని రుణ సౌకర్యం కల్పిస్తోందని తెలిపారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. రైతులను మద్దతు ధరతో ఆదుకోకపోతే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు వ్యాపార సంస్థలపై ప్రభుత్వ ఒత్తిడి కొనసాగుతుందన్నారు. ?ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, డీబీవీ స్వామి, శాసనసభ్యుడు ఎం. అశోక్ రెడ్డి, పొగాకు వాణిజ్య సంస్థల ప్రతినిధులు, పలువురు రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఒంగోలులో ముదిరిన రాజకీయ సమరం

**-ఎమ్మెల్యే అయితే ఎవరినీ వదలను -- బాలినేని**

**-వైసీపీ కోసమే జనసేనను అడ్డం పెట్టుకుని మాట్లాడుతున్నారు- దామచర్ల**

**-అవినీతి ఆరోపణలపై విచారణకు బాలినేని డిమాండ్..**

**-ఆరోపణలను ఖండించిన ఎమ్మెల్యే జనార్దన్**

**-ఇద్దరికీ క్లాస్ పీకిన అధిష్టానం**





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఆగస్టు 10:**

ఒంగోలు రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం వేడెక్కింది. మాజీ మంత్రి, జనసేన నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన ఆరోపణలకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఘాటుగా స్పందించడంతో ఇరువర్గాల మధ్య రాజకీయ విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని బాలినేని డిమాండ్ చేయగా.. జనసేన పార్టీని అడ్డం పెట్టుకుని బాలినేని వైఎస్సార్‌సీపీకి పనిచేస్తున్నారని, కూటమిలో విభేదాలు సృష్టించేందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని దామచర్ల ఆరోపించారు.

**ఎమ్మెల్యే అయితే ఎవరినీ వదలను...**

ఒంగోలులోని తన నివాసంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తన అనుచరులు, జనసేన కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఆయన కుటుంబ సభ్యులపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎమ్మెల్యే, ఆయన కుటుంబంపై లేఖ రాసిన తన అనుచరుడు బొమ్మినేని మురళిని పోలీసులు ఇబ్బందులకు గురిచేశారని బాలినేని ఆరోపించారు. ముందస్తు బెయిల్ పొందినప్పటికీ అక్రమంగా నిర్బంధించి వేధించారని పేర్కొన్నారు.క్రషర్ యజమాని నరసింహారెడ్డికి సంబంధించిన వివాదంలో తాను పోలీసు అధికారులతో మాట్లాడిన సందర్భంలో తనను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని బాలినేని ఆరోపించారు. నరసింహారెడ్డిని అక్రమంగా రిమాండ్‌కు పంపారని పేర్కొన్నారు. పోలీసు అధికారుల వ్యవహారశైలికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. వెంకట సుబ్బారావు భూ వివాదం విషయంలో ఆయన కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బెదిరించారని కూడా ఆరోపించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని బాలినేని పేర్కొన్నారు.

**రేషన్ బియ్యం, ఇసుక, మద్యం వ్యవహారాలపై ఆరోపణలు...**

రేషన్ బియ్యం, ఇసుక, మద్యం దుకాణాల వ్యవహారాల్లో ఎమ్మెల్యే అవినీతికి పాల్పడుతున్నారంటూ బాలినేని ఆరోపించారు. ఈ ఆరోపణలకు సంబంధించి తన వద్ద ఆధారాలు ఉన్నాయని, అవసరమైన సమయంలో వాటిని బయటపెడతానని అన్నారు. తనపై రాజకీయ కక్షతో జనసేన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించిన బాలినేని.. ఇకపై వారంలో నాలుగు రోజులు ఒంగోలులోనే ఉంటానని చెప్పారు. ప్రజలకు అన్యాయం జరిగే ప్రతి అంశంలో జోక్యం చేసుకుని వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తాను, తన కుమారుడు కూడా పోటీ చేస్తారని బాలినేని స్పష్టం చేశారు. భవిష్యత్తులో తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రస్తుత రాజకీయ పరిణామాలపై తగిన విధంగా స్పందిస్తానని హెచ్చరించారు.

**బాలినేని వైసీపీ కోసమే పనిచేస్తున్నారు...**

బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తీవ్రంగా ఖండించారు. ఒంగోలులోని గుంటూరు రోడ్డులో ఉన్న టీడీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జనసేన పార్టీని అడ్డం పెట్టుకుని బాలినేని వైఎస్సార్‌సీపీకి పనిచేస్తున్నారని ఆరోపించారు. కూటమి పార్టీల మధ్య విభేదాలు సృష్టించాలనే ఉద్దేశంతోనే బాలినేని తనపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇంతకాలం తాను మౌనంగా ఉన్నానని, ఇకపై ప్రతి ఆరోపణకు సమాధానం ఇస్తానని అన్నారు.

**బాలినేని తప్పులు ముద్రిస్తే పుస్తకాలు సరిపోవులి...** బాలినేని గత రాజకీయ వ్యవహారాలను ప్రస్తావిస్తూ దామచర్ల ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బాలినేని చేసిన తప్పులను ముద్రించాలంటే కరపత్రాలు కాదు, పుస్తకాలు కూడా సరిపోవని వ్యాఖ్యానించారు.

అమావాస్య, పౌర్ణమికి ఒకసారి ఒంగోలు వచ్చి తనపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ఒంగోలులోనే ఉండాలని గతంలో అనేకసార్లు చెప్పినా బాలినేని తరచూ వచ్చి రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో తనపై 79 అక్రమ కేసులు నమోదు చేశారని దామచర్ల పేర్కొన్నారు. బాలినేని జనసేనలోకి వెళ్లకుండా ఉంటే ఆయన చేసిన తప్పులకు జైలుకు వెళ్లాల్సి వచ్చేదని వ్యాఖ్యానించారు.

**మద్యం దుకాణాల వ్యవహారంపై సవాల్...**

గత ప్రభుత్వ హయాంలో బార్ షాపులను సిండికేట్ చేసి బాలినేని, ఆయన కుమారుడు కోట్లాది రూపాయలు వసూలు చేశారని దామచర్ల ఆరోపించారు. ఈ ఆరోపణలపై తాను కాణిపాకం వెళ్లి ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, బాలినేని కూడా అక్కడికి వచ్చి ప్రమాణం చేయగలరా? అంటూ సవాల్ విసిరారు. బాలినేని కుమారుడు ప్రణీత్ రెడ్డిపై కూడా దామచర్ల తీవ్ర ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వంలో జరిగినట్లు కూటమి ప్రభుత్వంలో రౌడీయిజం చేయాలంటే సహించేది లేదని స్పష్టం చేశారు.

**ఆరోపణలు.. ప్రత్యారోపణలతో వేడెక్కిన రాజకీయం...**

ఒంగోలు రాజకీయాల్లో ఒకే రోజు ఇరువురు కీలక నేతలు పరస్పరం తీవ్ర ఆరోపణలు, విమర్శలు చేసుకోవడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఒకవైపు అధికార కూటమి ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఖండిస్తూ, గత ప్రభుత్వ హయాంలో జరిగిన వ్యవహారాలను ప్రశ్నిస్తుండగా.. మరోవైపు మాజీ మంత్రి, జనసేన నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ వ్యవహారాలపై విచారణకు డిమాండ్ చేస్తున్నారు. ఇద్దరు నేతలు తమ వాదనలకు ఆధారాలు ఉన్నాయని ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆరోపణలు, ప్రత్యారోపణలు రాజకీయ విమర్శల స్థాయిని దాటి వ్యక్తిగత విమర్శలకు చేరుకోవడంతో ఒంగోలు రాజకీయాల్లో రానున్న రోజుల్లో పరిణామాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశం కనిపిస్తోంది. ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలు, పోలీసుల వ్యవహారశైలి, మద్యం--ఇసుక--రేషన్ బియ్యం వ్యవహారాలు, కూటమి పార్టీల అంతర్గత సమన్వయం వంటి అంశాలు ఇరువర్గాల మధ్య ప్రధాన రాజకీయ అస్త్రాలుగా మారుతున్నాయి. ఎవరి ఆరోపణల్లో వాస్తవం ఎంత? ఎవరి వద్ద ఉన్న ఆధారాలు ఏమిటి? అనే అంశాలపై అధికారిక విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతానికి మాత్రం బాలినేని--దామచర్ల మధ్య మాటల యుద్ధం ఒంగోలు రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

**టీడీపీ, జనసేన పార్టీ లు ఇద్దరికీ ఫోన్ కాల్స్...**

రెండు పార్టీ లు నుంచి బాలినేని కి దామచర్ల జనార్దన్ కి పైన అధిష్టానం నుంచి ఫోన్ కాల్స్ వచ్చినట్లు సమాచారం. ఇద్దరు మీడియా సమావేశం లు ఏర్పాటు చేయవద్దు అంటూ టీడీపీ , జనసేన, అగ్రనేతల నుంచి ఫోన్ చేసి కూటమి పరువు బజారుకు ఈడ్చవద్దని మాట్లాడినట్లు సమాచారం. ఏ సమస్య ఉన్న అధిష్టానానికి ఫిర్యాదు చేయాలి కానీ ఇలా రోడ్డుపైకి పార్టీని తీసుకురావద్దని ఘాటుగా స్పందించినట్లు సమాచారం.కూటమి లో అంతా సమన్వయం పాటించాలి అంటూ కూటమి నేతల నుంచి హెచ్చరికలు జారీ అయ్యాయి. ఇంతటితో పోతే నయం కానీ రేపు స్థానిక సంస్థల ఎన్నికలు సమయానికి టికెట్స్ విచ్చే విషయంలో మళ్లీ ఖచ్చితంగా వీళ్లు ఇద్దరు మాటలు యుద్ధం జరుగుతుంది అని పలవురు నేతలు గుస గుసగుసలు వినిపిస్తున్నాయి.

# నిర్దేశిత గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ పి రాజా బాబు ఆదేశం**



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 10**

ప్రతి అర్జీ చదివి నియమ నిబంధనలకు లోబడే అర్జీలను పరిష్కరించాలి. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోగా, నాణ్యతతో పరిష్కరించాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్‌లోని 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' హాలులో సోమవారం నిర్వహించిన "మీ కోసం" కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి కలెక్టర్ స్వయంగా వినతిపత్రాలను స్వీకరించి, ఆయా సమస్యలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆగస్టు 15 తరువాత నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల నుండి నేరుగా అభిప్రాయాలు తీసుకుంటామని దీనిపై అధికారులతో చర్చిస్తామని ఆయన చెప్పారు. అధికారుల వద్ద ఇన్ ప్రొగ్రెస్ లో ఉన్న కేసుల సంఖ్యను తక్షణమే తగ్గించాలని, పెండింగ్‌లో ఉన్న ప్రతి అర్జీని త్వరగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. పిటిషన్లను పరిష్కరించే క్రమంలో ప్రతీ అర్జీని చదివి నియమ నిబంధనలకు లోబడి మాత్రమే అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. బాధితుడికి సంతృప్తికరమైన మరియు శాశ్వతమైన పరిష్కారం లభించేలా క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. మీ కోసం ద్వారా 286 వినతుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి,జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మలత, ప్రొబెషనరి డిప్యూటి కలెక్టర్ రాజా మధ్యూస్ తో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో విచ్చలవిడిగా అక్రమాలు!

## ఉపాధ్యాయ నియామకాల్లో మెరిట్ జాబితా ఏది: డాక్టర్ అశోక్ కుమార్

## రూ. 10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 10:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి విషయంలోనూ అక్రమాలు, లంచగొండితనం విచ్చలవిడిగా పెరిగిపోయాయని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతోందని వైఎస్సార్‌సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ అక్రమాలు, నిరుద్యోగ సమస్యలు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అద్దంకిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

**ఉద్యోగ నియామకాల్లో అరాచకం..:** విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుల నియామకాల్లో కూటమి ప్రభుత్వం అరాచకాలకు పాల్పడిందని డాక్టర్ అశోక్ కుమార్ ఆరోపించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా ఎటువంటి మెరిట్ జాబితా విడుదల చేయకుండా నేరుగా అపాయింట్‌మెంట్ లెటర్లు ఇళ్లకు పంపడం దారుణమన్నారు. ప్రభుత్వ అనుకూల అకాడమీల ద్వారా నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి తమ వారికి ఉద్యోగాలు కట్టబెట్టారని విమర్శించారు. ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. రూ. 10,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం శోచనీయమన్నారు.

**మహిళల భద్రత గాలికొదిలేశారు..:** రాష్ట్రంలో మహిళలపై




అఘాయిత్యాలు తీవ్రస్థాయికి చేరాయని అశోక్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. పసిబిడ్డలు అదృశ్యమైనా పట్టుకోలేని అసమర్థ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాజమండ్రిలో డాక్టర్‌ను కారుతో గుద్ది చంపిన ఘటనలో అసలు సూత్రధారులను వదిలేసి నామమాత్రపు అరెస్టులతో సరిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను, రాష్ట్ర భవిష్యత్తును పక్కనబెట్టి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు సోషల్ మీడియాలో ట్వీట్ల యుద్ధాలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.



**లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి..:** డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో విఫలమైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డాక్టర్ అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. అలాగే ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా మోసం చేసినందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, యువజన మరియు విద్యార్థి విభాగాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### 222 వినతులు స్వీకరించిన కలెక్టర్ విజయ సునీత

### తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశం



**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 19**
ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేశారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ వేగంగా అందాలని అన్నారు.సోమవారం మార్కాపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై ఎటువంటి అలసత్వం వహించవద్దని ఆదేశించారు.అందిన ప్రతి అర్జీని నిర్దేశిత సమయంలో, ప్రాధాన్యత క్రమంలో క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 222 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 170, ఇతర శాఖలకు సంబంధించి 52 అర్జీలు ఉన్నాయి. అన్ని అర్జీలను సంబంధిత అధికారులకు బదిలీ చేసి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, మార్కాపురం ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీఓ అజయ్ కుమార్, డ్వామా పీడీ సువార్త, జిల్లా రవాణా అధికారి రాంబాబు, హౌసింగ్ పీడీ మోహన్ రావు, ఐసీడీఎస్ ఇంచార్జి పీడీ పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన అట్లూరి



**సి.ఎస్.పురం,పెన్ పవర్ ఆగస్టు 10**
మండలంలోని పెద్ద రాజుపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రాజుపాలెం, నలజనంపాడు రెవెన్యూ గ్రామాల రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పాస్ పుస్తకాలను సోమవారం స్వర్ణ గ్రామ కార్యాలయంలో కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు పాల్గొని విఆర్ఓ మాల్యాద్రి సమక్షంలో రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా అట్లూరి రామకృష్ణంరాజు మాట్లాడుతూ రాజుపాలెం, నలజనంపాడు రెవెన్యూ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే అనంతరం రైతుల భూములకు సంబంధించిన వివరాలను ఎల్పీ సర్వే నంబర్లతో పాస్ పుస్తకాలల్లో నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాస్ పుస్తకాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్ర మాత్రమే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో భూముల రీ-సర్వే సందర్భంగా సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోలను ముద్రించారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుల భూములకు సంబంధించిన అధికారిక పత్రాలను ప్రభుత్వ గుర్తింపుతో అందజేస్తోందన్నారు. రైతులు తమ పాస్ పుస్తకాలను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మాల్యాద్రి, గ్రామ టిడిపి అధ్యక్షులు దనెంకుల మాలకొండయ్య, నీటి సంఘం అధ్యక్షురాలు అట్లూరి సుబ్బ లక్ష్మమ్మ, బూత్ కన్వీనర్ రమణయ్య, నాగ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లి ఆలయ స్థల పరిశీలన

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 10**
మండలంలోని మిట్టపాలెం గ్రామంలో సుమారు 300 ఏళ్ల చరిత్ర కలిగిన గ్రామదేవత అంకాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు కొరకు అర్జీ సమర్పించిన సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు సోమవారం నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు స్థలాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో నారాయణస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, నాయుడు లక్ష్మీనారాయణ, చావా ఆదినారాయణ, చావా ప్రభాకర్, చావా రాజేంద్ర, కాలువ నరసయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి కార్యాచరణ

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి -మాదాసు రమేష్




**సి ఎస్ పురం,పెన్ పవర్ ఆగస్టు 10**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని జనసేన సెంట్రల్ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ సభ్యులు మాదాస్ రమేష్ జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ సూచనలతో మండల కేంద్రం సి ఎస్ పురం లోని నారాయణస్వామి కాంప్లెక్స్ లో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశంను సభాధ్యక్షులు ఉషా శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ ఆంధ్రప్రదేశ్ కమిటీ సభ్యులు మాదాసు రమేష్ , జిల్లా కార్యదర్శి రహీముల్లా, మానం నాగేష్ , కనిగిరి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాషిని, సింగిల్ విండో డైరెక్టర్ తోట నారాయణ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరై పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. గ్రామాల వారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించి, ప్రజల్లో మంచి ఆదరణ ఉన్న నాయకులను గుర్తించి అభ్యర్థుల ఎంపిక చేయాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందుగానే గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి బూత్, వార్డు, గ్రామ, మండల స్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు జనసేన సిద్ధాంతాలు, విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, స్థానిక బలాబలాలు ఆధారంగా ఎన్నికల వ్యూహాన్ని రూపొందించి బలంగా ఉన్న ప్రాంతాల్లో తప్పకుండా పోటీ చేయాలని, మిగిలిన చోట్ల సమన్వయంతో ముందుకు సాగాలని, ఐక్యంగా పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రహీముల్లా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాషిని, సింగిల్ విండో డైరెక్టర్ తోట నారాయణ, జనసేన పార్టీ నాయకులు ఉల్లిపాయలు సుబ్బరాయుడు, మానం నాగేష్, బండారు శోభనబాబు, మౌలయ్య, రవి, నాగేశ్వరరావు, వెంకట్, రాజా, సాయి, రామకృష్ణ, కిషోర్, హజరత్, సత్యనారాయణ, రాము, వేణు, జనసేన వీర మహిళలు మరియు వెంగలశెట్టి బాబురావు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా ఆర్ ఎం పి వైద్యుల సంఘం అధ్యక్షులుగా డాక్టర్ ఇమాంస



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 10**
ప్రకాశం జిల్లా ఆర్ ఎం పి వైద్యుల సంఘం నూతన అధ్యక్షులుగా డాక్టర్ సయ్యద్ ఇమాంస ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం నాడు ఒంగోలులో జరిగిన ఒక కార్యక్రమంలో పదవి స్వీకారం జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న ఆర్.ఎం.పి వైద్యుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి చాయ శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తమ యూనియన్ ను పటిష్టంగా రూపొందించడంతోపాటు, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతానని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యుల సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం లో డీఎస్సీ అక్రమాలపై గిద్దలూరు నియోజకవర్గంలో యువత,విధ్యార్థులు,వైఎస్సార్సీపీ భారీ ర్యాలీ





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 10**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కె.పి.నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గం గిద్దలూరు పట్టణంలో గాంధీబొమ్మ సెంటర్ నుండి పొట్టిశ్రీరాములు విగ్రహం మీదుగా రాచర్ల గేట్ సెంటర్ లోని వై.యస్.ఆర్. విగ్రహం వరకు భారీ జనసందోహం మధ్య డీఎస్సీ అక్రమాలకు నిరసనగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్సీ అభ్యర్థులు, విద్యార్థులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో ఎంపిపిలు మేదురి వెంకట రావు గారు,వేగినాటి ఓసుర రెడ్డి ,జెడ్పీటీసీలు సారె వెంకట నాయుడు ,పగడాల శ్రీరంగం ,బండ్లమూడి వెంకట రాజయ్య ,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి నెమలిదిన్నె చెన్న రెడ్డి ,రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా కృష్ణ రెడ్డి ,రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి సూరా స్వామి రంగా రెడ్డి ,రాష్ట్ర ఆర్టీఐ విభాగ ప్రధాన కార్యదర్శి కడప వంశీధర్ రెడ్డి ,రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి వేమిరెడ్డి రామచంద్ర రెడ్డి ,రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సంయుక్త కార్యదర్శి చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కదిరి బాబురావు జన్మదినం సందర్భంగా రోగులకు అన్నదానం





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 10**
మాజీ శాసనసభ్యులు ,విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో అన్నదాన కార్యక్రమం మరియు ఎస్ కే ఆర్ మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో ప్రధాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి బంధువులతో పాటు ఆహార వసతి లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఉచితంగా భోజనం అందించారు.ట్రస్ట్ కన్వీనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు జన్మదినం సంధర్భంగా పేదలకు ఆహారం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.కదిరి బాబురావు ఆయురారోగ్యాలతో ,సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ పులిశాంతి,మున్సిపల్ వింగ్ అధ్యక్షులు ఎస్ వి గోవర్ధన్ రెడ్డి,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రహీమ్ ,మాజీ ఎంపీటీసీలు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి ,షేక్ జిలాని బాషా,మాజీ కౌన్సిలర్స్ షేక్ ఫయాజ్, షేక్ రహీమ్ ,మండల రైతు అధ్యక్షులు ముల్లంగి శ్రీహరి రెడ్డి,కనిగిరి పట్టణ కార్యదర్శి బొట్టు శ్రీను, వైసీపి వాలంటీర్ జిల్లా అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, మాజీ మెంబర్ షేక్ షరీఫ్, కటకం లచ్చేసు, కనిగిరి వాణిజ్య విభాగం కార్యదర్శి ఫణింద్ర బాబు, ముత్యాల ప్రతాప్ ,మాజీ కౌన్సిలర్ దాసరి మురళీ,మార్తాల రామిరెడ్డి, చాగంరెడ్డి అమర్నాథ్ రెడ్డి, ఖాదర్ బాషా,టివి. మస్తాన్ వలి, షేక్ రషీద్ ,జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఖాసీంసా, మదార్ వలి, కరీముల్లా, ఖాదర్ జిలాని,షేక్ గని, షరీఫ్, రహిమాన్, రషీద్, చిల్లా సాయి,తిప్పులూరి రాధా కృష్ణారెడ్డి ,భారత్ గ్యాస్ సంధాని, చొప్పవరపు సుబ్బయ్య, బద్దెల నరసింహ, కండే స్వామి,కేతినేని రాంబాబు,సిహెచ్ ఏడుకొండలు,రామ్మోహన్ ,కిషోర్, బద్రి, చందా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం కార్యక్రమానికి 44 ఫిర్యాదులు

**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 10**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఓఎస్డీ నవజ్యోతి మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజలు వచ్చి 44 ఫిర్యాదులు అందజేశారు.ఫిర్యాదుదారులతో అధికారులు మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి చట్టపరంగా సత్వర పరిష్కారం



చూపుతామని హామీ ఇచ్చారు. సంబంధిత స్టేషన్ల అధికారులతో మాట్లాడి తక్షణ విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం అందించాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఫిర్యాదులు పరిష్కరించాలని సూచించారు.భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు, చీటింగ్, కుటుంబ కలహాలు, అత్తింటి వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. కార్యాలయానికి రాలేనివారు సమీప పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు ఇవ్వవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ యు. నాగరాజు, సిఐ రామకోటయ్య, ఎస్ఐ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్, కొమరోలు మండల శాఖ అధ్యక్షులుగా లొక్కు శరత్ బాబు

**లొక్కు శరత్ బాబుకు నియామక పత్రాలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించిన గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 10**

గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కొమరోలు మండల శాఖ అధ్యక్షులుగా కొమరోలు మండలం బాదినేని పల్లి గ్రామానికి చెందిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు ప్రమాణ స్వీకారం చేశారు. కొమరోలు లోని ప్రగతి జూనియర్ కళాశాలలో సోమవారం కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి అధ్యక్షతన సమావేశ నిర్వహించారు. ఆ సమావేశానికి గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాగులూరి శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆ సమావేశంలో దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు ను గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కొమరోలు మండల శాఖకు అధ్యక్షులుగా ఎంపిక చేసి నియామక పత్రాన్ని శరత్ బాబుకు డాక్టర్ చక్రవర్తి అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వినియోగదారుల హక్కుల పై వారిలో చైతన్య కల్పించడం తమ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మార్కెట్లో వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు లేదా రసీదులు తీసుకోవడం వినియోగదారుల హక్కు అని, మార్కెట్లలో ఎన్నో మోసాలు జరుగుతున్నాయని, అయితే వినియోగదారులు మోసపోకుండా విద్యార్థులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్య పరిచేందుకు కృషి చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. రాబోవు రోజులలో మండల వ్యాప్తంగా వినియోగదారుల హక్కులు, అవినీతి నిరోధక చర్యలు,మానవ హక్కుల పై విస్తృతస్థాయిలో చైతన్య కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

తాను దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ద్వారా సమాజానికి అందిస్తున్న సేవలను,తనలో గల నీతి నిజాయితీ అంకిత భావం తదితర వాటిని గుర్తించి తనను గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్టు కొమరోలు మండల శాఖకు అధ్యక్షులుగా నియమించటం తనకు ఎంతో సంతోషంగా, గర్వకారణంగా ఉన్నదని అంటూ తనను కొమరోలు మండల శాఖ కు అధ్యక్షులుగా నియమించిన ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి, రాష్ట్ర శాఖ అధ్యక్షులు మాగులూరి శ్రీకాంత్ తదితరులకు శరత్ బాబు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధి,అంకితభావంతో నిర్వర్తించి ప్రజలు, విద్యార్థులు, వినియోగదారుల హక్కులను పరిరక్షిస్తూ వారికి న్యాయం చేస్తూ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ సంస్థకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెడతానని శరత్ బాబు ప్రకటించారు. ఆ కార్యక్రమంలో ప్రగతి జూనియర్ కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డియస్సి ఉద్యమ ర్యాలిలో విద్యార్థుల పోరు బాట

**విద్యార్థులకు అండగా వైస్సార్సీపీ ఉంటుంది... ఎమ్మెల్యే తాటిపర్తి**



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్టు 10**

విద్యార్థుల హక్కుల సాధన కోసం వారికి ఫీజు రీంబుర్స్ మెంట్ రావడం కోసం, దగా డియస్సిలో న్యాయం జరగడం కోసం వైస్సార్సీపీ అండగా ఉంటుందని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.సోమవారం దగా డియస్సిని నిరసిస్తు వైస్సార్సీపీ చేపట్టిన భారీ ర్యాలీలో విద్యార్థులు అగ్రభాగనా నిలిచి కదం తొక్కారు. ప్లే కార్డులు చేతపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు.పలు దఫాలుగా చెల్లించని ఫిజు రి అంబుర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేసారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ చదువులు పూర్తి చేసి ఉద్యోగాలు రాక నిరుద్యోగులు అల్లాడుతుంటే, వారి తల్లి దండ్రులు మానసిక క్షోభనుఅనుభవిస్తున్నారని, దగా డియస్సి ఉద్యమంలో పాల్గొంటున్నారని అన్నారు.విద్యార్థులకు బాసటగా నిలిచి విద్యకు, ఉద్యోగాలకు ప్రోత్సాహకారంగా నిలవవలిసిన ప్రభుత్వం వ్యతిరేక విధానాలను అవలంభించడం దుర్మార్గమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు డియస్సి ఉద్యమ ర్యాలీలో పాల్గొనడంతో నినాదాలతో జాతీయ రహదారి జనసందోహంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా యూటిఎఫ్ 53వ ఆవిర్భావ దినోత్సవం

**గుడ్లూరుశాఖ ఆధ్వర్యంలో ఎంఆర్సీ నందు నిర్వహణ.**

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 10:**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) ఆవిర్భవించి 52 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏపీ యూటీఎఫ్ గుడ్లూరు శాఖ ఆధ్వర్యంలో 53వ ఆవిర్భావ దినోత్సవం ఎంఆర్సి, గుడ్లూరు వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ పతాకం ఆవిష్కరించి, ఉద్యమ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు గత 53 సంవత్సరాలుగా సంఘం యొక్క ఉద్యమ ప్రస్థానాన్ని, అలాగే సంఘ నాయకులు త్యాగాలను, సైదాంతిక లక్ష్యాలను గుర్తు చేస్తూ భవిష్యత్తు కార్య నిర్దేషించారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగినదని యూటిఎఫ్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు జి.మధుసూదన్ రావు, సీనియర్ నాయకురాలు యు.జ్యోతి కుమారి, మండల బాధ్యులు వై.మల్యాద్రి, ఎస్.సూర్యనారాయణ, ఎం.రమేష్ బాబు, ఎస్.ప్రసన్నకుమారి, బివిఎల్ఎన్ మూర్తి, సీనియర్ నాయకులు కే.వెంకటేశ్వర్లు, ఎస్.వి.కుమారస్వామి, పి.శ్రీనివాసులు రెడ్డి, పి.మనోహరం, ఆర్.సుధాకర్, ఎస్.కె రసూల్ బాషా, ఎస్కే.ఖాదర్ వలీ, పి.మాల్యాద్రి, ఏ.రాజా, కే.కృష్ణారెడ్డి, జి.మాల్యాద్రి, ఎన్.హరికృష్ణ, సిహెచ్.మాధవరావు, పి.వాణి, కేఈ సుజాత, ఎం.సుందర్రాజు తదితరులు పాల్గొన్నారు.



## మహనీయులకు" ఆది త్యాంజలి"

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 10**

ఆదిత్య డిగ్రీ కాలేజీలో "జాతీయ సేవా పథకం" (యన్.యస్.ఎస్) కార్యక్రమాలలో భాగంగా ఆగష్టు 10న సోమవారం సాయంత్రం 4.30 గంటలకు మన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 150వ,మాతెలుగు తల్లికి మల్లెపూదండ గేయం రచయిత శంకరంబాడి సుందరాచారి 112వ, తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి 156వ జయంతులతోపాటు భారతదేశ జాతీయగీతం "జన గణ మన'గేయ రచయిత రవీంద్ర నాథ్ ఠాగూర్ 85వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం స్థానిక బాలాజీరావుపేటలో పోలేరమ్మ గుడి ప్రక్కన ఉన్న పిదప కళాశాల తెలుగు అధ్యాపకులు డా. నూనె అంకమ్మరావు సభకు అధ్యక్షత వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కె.సురేష్ మాట్లాడుతూ భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య,"మా తెలుగు తల్లికి మల్లెపూదండ" గేయం రచయిత శంకరం బాడి సుందరాచారులు, రవీంద్రనాథ్ ఠాగూర్, చెళ్లపిళ్ల వారు చాలా గొప్ప వాళ్ళని, చరిత్రలో వాళ్ళంతా చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తులని తెలిపారు. మరొక అతిథిగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో ఒక శక పురుషుడని,



యుగకర్తని,తిరుపతి వేంకట కవుల లో ఒకరిగా,తెలుగు సాహిత్యాన్ని పండితుల పరిధి దాటించి ప్రజల వద్దకు తీసుకెళ్లిన మహనీయుడని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, ప్రముఖ కవి యు.వి. రత్నం, ఆదిత్య డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ కోటేష్ , యన్.యస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.శ్రీనివాసులు, కార్యక్రమంలో రంగస్థల నటులు మిడసల మల్లిఖార్జున రావు, గుంటూరు సత్యనారాయణ, కేయస్వీ ప్రసాద్, కోవెలకుంట్ల బాలకోటయ్య, ఓరుగంటి ప్రసాద్ ఇంకా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 11-12 తేదీలలో ప్రజా ప్రతినిధులకు అవగాహనా కార్యక్రమం

**- జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జీ జోసఫ్ కుమార్**

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 10**

ఒంగోలులోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డోమా) కార్యాలయంలో, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) చట్టం–2025 నిబంధనలు, అమలు విధానంపై పంచాయ తీరాజ్ ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు పంచ్ సమ్మేళన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జీ జోసఫ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని ఈనెల 11న మంగళవారం ఉదయం 11.00 గంటలకు, జిల్లా నీటి యాజ మాన్య సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జెడ్పీటీసీ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు పాల్గొని, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) చట్టం–2025కు సంబంధించిన నిబంధనలు, మార్గదర్శకాలు, అమలు విధానంపై అవగాహన పొందనున్నారని తెలిపారు. 12వ తేదీ బుధవారం మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలను సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కార్యాలయాల్లో మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులకు నిర్వహించనున్నట్లు జోసఫ్ కుమార్ తెలిపారు. జిల్లా పరిధిలోని సంబంధిత ప్రజా ప్రతినిధులందరూ ఈ అవగాహన కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వేలమూరిపాడులో వైభవంగా శ్రీ సీతారామ స్వామి ప్రతిష్ఠోత్సవం!

**దేవస్థానానికి రూ. 3 లక్షల విలువైన స్థలం విరాళం**





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 10**

అద్దంకి మండలం, వేలమూరిపాడు గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానం 28వ ప్రతిష్ఠా మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి విశేష పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల శ్రేయస్సు, విద్యాభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా శ్రీ సరస్వతి హోమాన్ని నిర్వహించారు. ఈ హోమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హోమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో కరి. మౌనిక సుమారు రూ. 30,000 విలువైన విద్యా సామగ్రిని అందజేశారు.

**ఆలయానికి భూదానం, దాతలకు సత్కారం..:** దేవాలయ అభివృద్ధి కోసం కొల్లా. సుబ్బారావు సుమారు రూ. 3 లక్షల విలువైన 3 సెంట్ల స్థలాన్ని దేవస్థానానికి విరాళంగా సమర్పించారు. అదేవిధంగా గ్రామస్థులు కూడా తమ వంతుగా పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను, గ్రామ పెద్దలను స్వామివారి చిత్రపటం, శాలువా, ప్రసాదంతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో 500 మందికి పైగా భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ?ఈ కార్యక్రమంలో మన ఊరి అభివృద్ధి కమిటీ ప్రతినిధులు బబ్బూరి శ్రీనివాసరావు, గడ్డమడుగు నాగరాజు, వెలనాటి చందు, జగదీష్, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలి

**మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు**





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 10**

డీఎస్సీ –2025 నియామకాల్లో స్పోర్ట్స్ కోటాలో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలని అందుకు బాధ్యులైన మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు.సోమవారం విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలో డీఎస్సీ నియామకాలలో స్పోర్ట్స్ కోటాలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని ,విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరుతూ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు ,నియోజకవర్గ పరిశీలకులు జహీర్ అహ్మద్ ఆధ్వర్యంలో విజేత సూపర్ మార్కెట్ నుండి బుచ్చిరాజుపాలెం తహసీల్దార్ కార్యాలయం వరకు వైసీపి శ్రేణులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ విద్యార్థులు ,నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించే హక్కును కాలరాయాలని ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమన్నారు. గత కొన్ని రోజులుగా వైఎస్సార్ సీపి ఉద్యమాలు అత్యంత శాంతి యుతంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో నడుస్తుండగా అక్రమ అరెస్టులు చేయడం ,శాంతి యుతంగా నిర్వహించే ర్యాలీలను అడ్డుకోవడం సరికాదన్నారు .వైసీపి నేతల అక్రమ అరెస్టులను ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేటికి నిరుద్యోగ భృతి 3 వేలు చెల్లించక పోవడం ఓట్ల కోసం నిరుద్యోగులను మోసం చేయడమేనని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో వైసీపి కార్పోరేటర్లు, వార్డు అధ్యక్షులు ,వైసీపి అనుబంధ విభాగాల రాష్ట్ర ,జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లిన వెలిగొండ నిర్వాసితులు

**ఆర్అండ్ఆర్ పరిహారం కోసం ఆందోళన**

**సమస్య పరిష్కరించాలని డిమాండ్**





**మార్కాపురం: పెన్ పవర్ ఆగస్టు 10**

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ప్రాజెక్టులో మునిగిపోతున్న గ్రామాలకు చెందిన వందలాది మంది నిర్వాసితులు కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. 18 సంవత్సరాలు నిండిన నిర్వాసిత యువతకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, తగిన పరిహారం వెంటనే అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం చూపలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిపై కూడా నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం, పునరావాస ప్రయోజనాలు అందించాలి. అర్హత ఉన్న నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు ఇళ్లను ఖాళీ చేయించవద్దని వారు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం అనంతరం కనీసం మూడు నెలల సమయం ఇవ్వాలని కోరారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.నిర్వాసితుల ఆందోళనతో కలెక్టరేట్‌లో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, పోలీసు అధికారులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. నిర్వాసితులతో చర్చించి వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రాజెక్టు నిర్మాణంతో తమ జీవనోపాధి కోల్పోతున్నామని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని నిర్వాసితులు కోరారు. ఆందోళనలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జెండాలు పట్టుకుని నినాదాలు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# అర్హులైన ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేస్తాం

ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి హామీ



**మార్కాపురం, పెన్ పవర్ ఆగస్టు 10**

వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంత యువత, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతులు మెరుగుపడి వ్యవసాయానికి కొత్త ఊపు వస్తుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండా రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, 3000 కోట్లు ఖర్చు చేసి ఒక నెలలో వెలుగొండ సాగర్‌కు నీళ్లు ఇస్తామని వెల్లడించారు. ఇకనైనా వైసీపీ నాయకులు యువతను రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. వెలుగొండ ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పెనుగొండతో పాటు ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.అర్హత ఉన్న ప్రతి నిర్వాసితుడికి పునరావాసం, పరిహారం, ప్లాట్లలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మార్కాపురంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయండి

సీఎం చంద్రబాబును కోరిన టీడీపీ పరిశీలకులు శాసనాల



**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 10**

జిల్లా కేంద్రమైన మార్కాపురంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలతో పాటు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని టీడీపీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందజేశారు. సోమవారం సీఎంను కలిసిన ఆయన నూతన జిల్లా అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలలు లేకపోవడంతో పేద విద్యార్థులు ప్రైవేటు కాలేజీల ఫీజులు కట్టలేక చదువు ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురం జిల్లా ఆర్థికంగా వెనుకబడినా విజ్ఞానవంతులకు కొదవలేదని, ప్రభుత్వ కళాశాల వస్తే చాలా మంది విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఉన్నత విద్య కోసం 200 కి.మీ దూరంలోని నాగార్జున యూనివర్సిటీకి లేదా 100 కి.మీ దూరంలోని ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్సిటీకి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.మార్కాపురం ప్రాంతంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని వివరించారు.ఇదే సమయంలో వెనుకబడిన రాయలసీమ జిల్లాలతో పాటు మార్కాపురం జిల్లాను హార్టీకల్చర్ హబ్ లో చేర్చినందుకు, వెలిగొండ ప్రాజెక్టు పనులు తుది దశకు చేరుకున్నందుకు సీఎం చంద్రబాబుకు శాసనాల కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ హక్కుల రక్షణకు యూటీఎఫ్ నిరంతర పోరాటం



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 10**

ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా యూటీఎఫ్ (యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్) నిరంతరం పోరాడుతోందని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. స్థానిక క్లబ్ రోడ్డులో గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల యూటీఎఫ్ నాయకులు, శ్రేణుల భాగస్వామ్యంతో 52వ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చయ్య యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1974లో ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక ఆర్థిక బకాయిల సాధనలోనూ, సర్వీసు సంబంధిత సమస్యల పరిష్కారంలోనూ సంఘం ఎన్నో విజయాలను అందించిందని పేర్కొన్నారు. గిద్దలూరు మండల ప్రధాన కార్యదర్శి గల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 'అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ' అనే ప్రధాన నినాదంతో యూటీఎఫ్ ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి మాధవి దేవి, సీపీఎస్ జిల్లా కన్వీనర్ ఆవుల రాజు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, గిద్దలూరు మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు రామచంద్రా రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రాచర్ల మండల బాధ్యులు రఘురామ్, రంగారెడ్డి, కొమరోలు మండల బాధ్యులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డితో పాటు జిల్లా కౌన్సిలర్లు మహానంది రెడ్డి, కృష్ణయ్య, మురళీధర్ రెడ్డి, ఈ. వెంకటేశ్వర్లు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల కోలాహలం నడుమ ఘనంగా జరిగిన మాజీమంత్రి డాక్టర్ శిద్దా రాఘవరావు పుట్టినరోజు వేడుకలు

**– ఉమ్మడి ప్రకాశం జిల్లాల నుండి భారీగా తరలి వచ్చిన అభిమానులు**

**– పుట్టిన రోజు వేడుకలలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించిన శిద్దా అభిమానులు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 10**

మాజీమంత్రి డా. శిద్దా రాఘవరావు పుట్టినరోజు వేడుకలు సోమవారం శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా జరిగాయి. అభిమానుల ఆధ్వర్యంలో పుట్టినరోజు ఏర్పాట్లు మిన్నంటాయి. తమ అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. డా.శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా సుధీర్ కుమార్ లకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభం,మంగళవాయిద్యాల తో స్వాగతం పలికారు. గోల్డెన్ గ్రానైట్ గిరి బాబు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను డా. శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేసి అభిమానులు ఏర్పాటు చేసిన గజమాల ను స్వీకరించారు.

**సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు వేడుకలు**

మాజీమంత్రి డా. శిద్దా రాఘవరావు పుట్టినరోజు సందర్భంగా గోల్డెన్ గ్రానైట్ ఏ.గిరి బాబు,కాట్రగడ్డ రవణయ్య ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలు అందరి మన్ననలు పొందాయి. చీమకుర్తి మండలం లోని అంగన్వాడీ స్కూల్ విద్యార్థులు సుమారు 1300 మందికి మీల్స్ ప్లేట్, స్టీల్ గ్లాసెస్ అందించారు. ఎస్.కె.ఆర్ భదిరుల పాఠశాల విద్యార్థుల ఎడ్యుకేషన్ కిట్స్,పాటిమీద పాలెం ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకానికి కూకింగ్ గ్యాస్ ఏడాది ఖర్చు, అభిమానుల ఆధ్వర్యంలో దర్శి లో మునిసిపల్ కార్మికులకు అన్నదానం,బట్టలు,నెల్లూరు జిల్లా కలిచేడు స్కూల్ లో అన్నదానం, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు శివమ్ ఫౌండేషన్ ద్వారా నగరం లోని పేదలకు అన్న సంతర్పణ నిర్వహించి డా. శిద్దా రాఘవ రావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ తమ దాతృత్వం చాటుకున్నారు. జిల్లా అంతటా ఆర్యవైశ్య సంఘాలు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు.



**జ్యోతి గ్రానైట్ ఆధ్వర్యంలో వేడుకలు**

మాజీ మంత్రి డా.శిద్దా రాఘవ రావు పుట్టినరోజు సందర్భంగా జ్యోతి గ్రానైట్స్, జ్యోతి క్వార్ట్జ్, సర్ఫేసెస్ సిబ్బంది ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి గజమాలను తమ చైర్మన్ కు అలంకరణ చేసారు. కామాక్షి గ్రానైట్, వాసవి గ్రానైట్ ఆలయ సిబ్బంది ఎమ్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పూల కిరీటం,గజ మాలతో తమ ప్రియతమ నాయకుడు డా.శిద్దా రాఘవరావు కు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల ఆత్మీయ శుభాకాంక్షలు తో చిమకుర్తి హరిహర క్షేత్రం సందడిగా మారింది. చిమకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖులు, ముఖ్యంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి ఆర్యవైశ్య సంఘం నాయకులు,గ్రానైట్ రంగాలకు చెందిన ప్రముఖులు,వాసవి మహిళలు,వాసవి యూత్ సభ్యులు,చీమకుర్తి పరిసర ప్రాంతాలకు చెందిన రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. తమ నాయకుడు డా.శిద్దా రాఘవరావు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు. ఉమ్మడి



ప్రకాశం జిల్లాలకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి డా. శిద్దా రాఘవ రావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు సూపర్ బజార్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, పెనుగొండ శ్రీనివాసరావు, రావూరి కాశీ రంగ, జనార్ధన్ రావు, జలదంకి కృష్ణారావు, కొత్తూరి శ్రీ రంగ నాయకులు, మండల ఆర్యవైశ్య నాయకులు,వాసవి మహిళలు,చీమకుర్తి ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో తమ నాయకుడు డా. శిద్దా రాఘవరావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రకాశం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు చీమకుర్తి కి చెందిన గ్రానైట్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు డా.శిద్దా రాఘవరావు కు శుభాకాంక్షలు తెలిపారు. ముండ్లమూరు,తాళ్లూరు,దోనకుండ,కురిచేడు,దర్శి ప్రాంతాలకు చెందిన డా. శిద్దా అభిమానులు తమ నాయకుడి పుట్టినరోజు వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళాభివృద్దే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం -కొండిశెట్టి వెంకటరమణయ్య

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 10**



మహిళల సంక్షేమం సాధికారికతకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక లక్ష్యంతో ప్రాధాన్యత ఇస్తుందని బిజెపి మండల ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్య అన్నారు మండల కేంద్రంలోని సి ఎస్ పురం లో సోమవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివియన్ మాధవ్ ఆదేశాల మేరకు జిల్లా బిజెపి అధ్యక్షులు పి వి కృష్ణారావు సూచనలతో మండల సమావేశం ను బిజెపి మండల అధ్యక్షులు పాశం రామకృష్ణ అనుమతితో మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి మాలాద్రి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశమునకు బిజెపి మండల ఇన్చార్జి కొండిశెట్టి వెంకట రమణయ్య పాల్గొన్నారు ఈ బిజెపి మండల మహిళా మోర్చా నూతన అధ్యక్షురాలు గా అన్నమనేని భాగ్యలక్ష్మి ని ఏకగ్రీవంగా నియమించారు ఈ సందర్భంగా కొడిశెట్టి రమణయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగేందుకు పలు సంచలమా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు మహిళలు ఆర్థిక స్వాలంబన విద్య ఉపాధి భద్రతకు ప్రాధాన్యతిస్తుందని మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు భారత దేశం రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము గారిని, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ గారిని,ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా అవకాశం కల్పిస్తూ,కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారిక ద్వారా సంక్షేమ పథకాల తోటి ముందు పోతుందని త్వరలో పార్లమెంటులో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ప్రవేశ పెట్టడం కూడా జరుగుతుందని మహిళలకు గౌరవం ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు మహిళలు అన్ని రంగాల్లో రాణించి మండల స్థాయిలో పార్టీని మహిళా మోర్చా ముందుకు తీసుకెళ్లాలని కోరారు సందర్భంగా ఏకగ్రీవంగా మండల కార్యవర్గాన్ని నియమించారు నూతన అధ్యక్షురాలు గా అన్నమనేని భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులుగా సాధు సుజాత, పెనుమాల తిరుపతమ్మ, కుక్కల సుబ్బమ్మ, రెబ్బ విజయమ్మ, గోపినేని కాలఅమ్మ, పెద్దిరెడ్డి వెంకటసుబ్బమ్మ, ప్రధాన కార్యదర్శి గా పెనుమాల నారమ్మ, మన్నేపల్లి అనూష,కార్యదర్శులుగా సంగటి రవణమ్మ,బత్తుల గురమ్మ, ఆలా గంగమ్మ, సీతన బోయిన కుమారి, వ్యాసం సుజాత, సూరిశెట్టి పద్మ, కోశాధికారిగా పసుపులేటి నారాయణమ్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇండ్ల దుర్గాప్రసాద్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇండ్ల వెంకట సత్యం, జాజం చిన్న సుబ్బయ్య.మాజీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మాదినేని లక్ష్మణ్, పెనుబాల చెన్నయ్య, చిన్న రాయుడు,పి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కదిరి బాబురావు విద్యాసంస్థలలో ఘనంగా కదిరి బాబురావు జన్మదిన వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 10**

మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలలో విద్యాసంస్థల అధినేత,మాజీ శాసన సభ్యులు కదిరి బాబురావు గారి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా కళాశాల డీన్ డాక్టర్ మోషే కేకు కట్ చేసి కదిరి బాబురావు గారికి జన్మదిన శుభకాంక్షలు తెలియజేశారు.హ్యాపీ భర్త్డే బాబురావు సార్ అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కొట్టే శ్రీను వాసులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు మూరం కాశిరెడ్డి, తీకెనం బాబురావు,దుగ్గని రోశయ్య, తీకెనం లక్ష్మి నారాయణ, ముడియాల గోపి, పాశం సురేష్, షేక్ నాయబ్ రసూల్, ఇరగని మాధవరావు ,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే సంజీవరావు పేట, ఉయ్యాలవాడ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలలో విద్యుత్ కు అంతరాయం

**గిద్దలూరు పెన్ వర్ ఆగస్టు 10**

సబ్‌స్టేషన్లలో సాంకేతిక మరమ్మత్తులు, విద్యుత్ లైన్ల నిర్వహణ , చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా రేపు మంగళవారం ఉదయం 7 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు సంజీవరాయుని పేట సబ్‌స్టేషన్ పరిధిలోని సంజీవరాయుని పేట, గడికోట, దేవనగరం, దొడ్డం పల్లె, కొమ్మునూరు, వేములపాడు ఉయ్యాలవాడ సబ్‌స్టేషన్ పరిధిలోని ఉయ్యాలవాడ, ఆదిమూర్తి పల్లె, సూరేపల్లి, అంకాలమ్మ పల్లె, లింగాపురంగ్రామాలలో గృహావసర, వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ముండ్లపాడు సెక్షన్ ఏఈఈ కె. వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ తాత్కాలిక అసౌకర్యానికి ప్రజలు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.



# వెలిగొండ నిర్వాసితులకు న్యాయం చేయాలి

వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్టు 10**

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన సుంకేసుల, చింతల ఉడిపి, గుండ్లచర్ల, కలనూతల గ్రామాల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ బాధితులకు తక్షణమే పూర్తిస్థాయిలో న్యాయం చేయాలనివైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ మేరకు ఎమ్మెల్యే కలెక్టర్ కార్యాలయానికి స్వయంగా వెళ్లి అధికారులతో చర్చించారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఆమెతో ఫోన్లో మాట్లాడి, నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు నిర్వాసిత న్యాయమైన డిమాండ్లను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లారు.2026 ఆగస్టు నాటికి 18 ఏళ్లు నిండిన 1,500 మందికి పైగా యువతకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని,500కు పైగా కుటుంబాలకు వెంటనే పరిహారం అందించాలని,వారికి స్పష్టమైన హామీ ఇవ్వకుండా ప్రాజెక్ట్ పేరుతో నీటిని విడుదల చేయడం సరికాదని అన్నారు. ఇళ్లు, సామాన్లు, జీవనోపాధిని మార్చుకోవడానికి ప్రజలకు కేవలం 10 రోజులు మాత్రమే సమయం ఇవ్వడం తీవ్ర అన్యాయమని గ్రామాలను ఖాళీ చేయడానికి కనీసం 3 నెలల సమయం ఇవ్వాలని డిమాండ్ చేసారు.ప్రజల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎమ్మెల్యే చంద్రశేఖర్ హెచ్చరించారు. గ్రామస్థుల ప్రతి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ అందే వరకు వారి తరఫున క్షేత్రస్థాయిలో పోరాడతానని హామీ ఇచ్చారు. అవసరమైతే గ్రామస్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని, న్యాయం జరిగే వరకు విరామం లేదని స్పష్టం చేశారు.

# డీఎస్సీలో అవినీతి.. సిబిఐ విచారణకు డిమాండ్

**డీఎస్సీ అక్రమాలపై వైసీపీ భారీ ర్యాలీ -అన్నా రాంబాబు ఆధ్వర్యంలో నిరసన**






**మార్కాపురం రూరల్ పెన్ పవర్ ఆగస్టు 10**

డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవినీతిని ఖండిస్తూ సోమవారం మార్కాపురం పట్టణంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది.మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ర్యాలీకి నాయకత్వం వహించారు. పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీని ప్రారంభించారు.ర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అందరూ చేతుల్లో బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ చేయాలి, నిరుద్యోగులకు న్యాయం చేయాలి, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి అంటూ నినాదాలు మారుమోగాయి.ర్యాలీ వైయస్సార్ బొమ్మ నుండి ఆర్డీఓ కార్యాలయం వద్దకు చేరుకుంది. అక్కడ అన్నా రాంబాబు మీడియాతో మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల్లో అర్హులైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ చలంచర్ల బాలమురళీకృష్ణ, వైసిపి స్టేట్ బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ పి ఎల్ పి యాదవ్, జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి, కోటిరెడ్డి, చెంచిరెడ్డి, మురారి వెంకటేశ్వర్లు, 18 బ్లాక్ ఇన్చార్జి సయ్యద్ గఫూర్, కేతగుడిపి మాజీ సర్పంచ్ పెద్ద మస్తాన్, సీఎం, విద్యార్థి విభాగం నాయకులు అంజిరెడ్డి, గౌస్ మొహిద్దిన్, టౌన్ సోషల్ మీడియా అధ్యక్షులు రఫీ, ఆయుబ్, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాల నాయకులు, యువత పాలుగున్నారు.

# చంద్రబాబు విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో రాజీనామా చేయించాలి

## -డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలి -కందుకూరులో వైకాపా భారీ నిరసన ర్యాలీ

## -వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ డిమాండ్

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 10:**

డీఎస్సీ--2025లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించేందుకు సీబీఐ దర్యాప్తునకు ప్రభుత్వం సిద్ధపడాలని ఆయన సవాల్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు డీఎస్సీ లో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై నిరుద్యోగులు, విద్యార్థులు, యువతకు సంఘీభావంగా కందుకూరులో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన మోటార్ బైక్ ర్యాలీలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ.. డీఎస్సీ మెరిట్ జాబితా, స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి అనేక ఆరోపణలు వెలువడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో నిరుద్యోగులు, డీఎస్సీ అభ్యర్థులు, విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.

**విచారణకు సిద్ధమైతే ప్రభుత్వాన్ని అభినందిస్తాం...**

తన కుటుంబ సభ్యులపై ఆరోపణలు వచ్చిన సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విచారణకు సిద్ధమయ్యారని బుర్రా గుర్తుచేశారు. అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా తనపై, తన కుటుంబ సభ్యులపై వస్తున్న ఆరోపణలను ఎదుర్కొనే నైతిక ధైర్యాన్ని ప్రదర్శించాలని అన్నారు. డీఎస్సీ వ్యవహారంపై సీబీఐ విచారణకు ఆదేశించి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలపై ఆందోళనలు జరిగిన సందర్భాలను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో డీఎస్సీ వ్యవహారంపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి లోకేష్ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు, విద్యార్థుల డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు.

**కేసులకు, నిర్బంధాలకు భయపడేది లేదు..:** ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును ఎవరూ అడ్డుకోలేరని బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు.



ఆందోళన కార్యక్రమాలపై పోలీసులు ఆంక్షలు విధించడం, ఒత్తిళ్లు తీసుకురావడం సరికాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. కందుకూరు నియోజకవర్గంలో శాంతియుత వాతావరణం కొనసాగాలని తాము కోరుకుంటున్నామని, ప్రజా సమస్యలపై మాత్రం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై వెనక్కి తగ్గేది లేదని అన్నారు.

**రామాయపట్నం పోర్టుపై బుర్రా ఆరోపణలు...**

రామాయపట్నం పోర్టు విషయంలోనూ బుర్రా మధుసూదన్‌యాదవ్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. పోర్టు అభివృద్ధి, నిర్వహణ విషయంలో ప్రభుత్వ రంగ ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. పోర్టు కోసం భూములు ఇచ్చిన రైతులు, ఇళ్లు కోల్పోయిన స్థానిక ప్రజల ప్రయోజనాలను పరిరక్షించాలని కోరారు.పోర్టు పరిధిలో స్థానికులకు, భూములు కోల్పోయిన కుటుంబాలకు ప్రాధాన్యతతో ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పోర్టు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్థానిక ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. అలాగే పొగాకు రైతుల సమస్యలపై కూడా పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని తెలిపారు. రైతుల సమస్యలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఆయనను కందుకూరు నియోజకవర్గానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు.

**సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ అమలయ్యాయి?....**

వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులకు సంఘీభావంగా నిర్వహించిన కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, యువతకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా, మహిళలకు సంబంధించిన హామీలు, నిరుద్యోగ భృతి, పెన్షన్లు తదితర అంశాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ సమస్యలపై రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. డీఎస్సీ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించి, నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**అంబేద్కర్ విగ్రహానికి నివాళులు...:** ర్యాలీలో భాగంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ కూడలి నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. డీఎస్సీ--2025లో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై న్యాయపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, నిరుద్యోగులు ప్లకార్డులు ప్రదర్శించారు. పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీ జెండాలతో ర్యాలీ కొనసాగింది. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏఓను కలిసి వినతిపత్రం సమర్పించారు. డీఎస్సీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధిత అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర్ రమేష్, లింగసముద్రం అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్‌రెడ్డి, వలేటివారిపాలెం అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, గుడ్లూరు మండల అధ్యక్షులు కాపులూరి కృష్ణ, జిల్లా నాయకులు తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, చీమల వెంకటరాజా, ఉప్పుటూరి నాగేశ్వరరావు, ఆవుల మాధవరావు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, ముప్పవరపు కిషోర్, బద్దిపూడి జయరావు, బిల్లా రమణయ్య, రావులకొల్లు బ్రహ్మానందం, మద్దసాని నవీన్, పాలవల్లి అమర్నాథ్‌రెడ్డి, ఉచ్చులూరి రవీంద్ర, మర్లపాటి ఆదాము, కాపులూరి మధు, అమ్మనబోయిన బ్రహ్మయ్య, చింతలపూడి రవీంద్ర, కట్టా హనుమంతరావు, నల్లమోతు చంద్రమౌళి, గుత్తా గోపి, సాదు మాధవరావు, షేక్ రహీం, తల్లపనేని గోపి, యడ్ల మాధవరెడ్డి, మందలపు మహేష్, ముప్పరాజు శ్రీనివాసులు, తుళ్లూరి ఆదిలక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి, కొత్తగొర్ల వసంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ దుమారం.. ఒకే రోజు వైసీపీ,టీడీపీ పోరు..!

### ఉదయం వైసిపి.. సాయంత్రం టిడిపి నియోజకవర్గంలో పొలిటికల్ రణం. ర్యాలీలతో రాజకీయ వేడి






**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 10**

డీఎస్సీ నియామకాలే ప్రధాన అస్త్రంగా సోమవారం మార్కాపురంలో రాజకీయంగా వేడెక్కింది. ఉదయం వైఎస్సార్సీపీ, సాయంత్రం టీడీపీ ఒకే అంశంపై ర్యాలీలు చేసి ప్రత్యర్థిపై విరుచుకుపడ్డాయి.

**ఉదయం రంగంలోకి అన్నా రాంబాబు.. :** గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఆధ్వర్యంలో ఉదయం భారీ ర్యాలీ జరిగింది. గడియార స్తంభం సెంటర్ లోని వైఎస్సార్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆర్డీవో కార్యాలయం వరకు సాగింది. వందలాది మంది కార్యకర్తలు, నిరుద్యోగులు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని, వెంటనే సీబీఐ విచారణ జరపాలని అన్నా రాంబాబు డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి అమలు, ఉద్యోగాల్లో పారదర్శకతపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని హెచ్చరించారు.

**వైసీపీ ఆరోపణలు..:** డీఎస్సీ 2025 ప్రక్రియలో అవకతవకలు జరిగాయని వైసీపీ నేతలు ఆరోపించారు. మెరిట్ కు బదులుగా పలుకుబడి, డబ్బుకు ప్రాధాన్యత ఇచ్చారని, అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని వారు అన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

**సాయంత్రం కౌంటర్ ఇచ్చిన కందుల..**

ఉదయం ర్యాలీకి కౌంటర్ గా సాయంత్రం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి రంగంలోకి దిగారు. 2025 డీఎస్సీ అభ్యర్థులతో కలిసి గడియార స్తంభం నుంచి దోర్నాల బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.

డీఎస్సీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగిందని, అక్రమాలు జరగలేదని కోర్టులు కూడా తేల్చాయని కందుల స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం వైసీపీ నిరుద్యోగులను రెచ్చగొడుతోందని ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం యువతకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**టీడీపీ ప్రతిదాడి..:** వైసీపీ చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలని టీడీపీ నేతలు కొట్టిపారేశారు. గత ప్రభుత్వ హయాంలోనే డీఎస్సీని నిర్వీర్యం చేశారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా నియామకాలు చేపట్టామని చెప్పారు. నిరుద్యోగుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**పోరుకు నాంది..** :ఒకే రోజు రెండు పార్టీలు బలప్రదర్శన చేయడంతో మార్కాపురంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. నిరుద్యోగుల ఓటు బ్యాంకును టార్గెట్ చేస్తూ రెండు పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. డీఎస్సీ అంశం రాబోయే ఎన్నికల్లో కీలకంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

## బలహీన వర్గాల అభివృద్ధికి కేటాయించిన నిధులను వారి కోసమే ఖర్చు చేయాలి

### - జిల్లా కలెక్టర్ రాజబాబు ఆదేశం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 10**

బలహీన వర్గాల ప్రాంతాలలో అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను వాస్తవ స్ఫూర్తితో ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన ' ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన ( పి.ఎం.ఏ.జె.ఏ.వై ) ' పథకం అమలుపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. జిల్లాకు కేటాయించిన నిధులు, వాటిని ఖర్చు చేస్తున్న తీరును జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.లక్ష్మానాయక్ ఈ సందర్భంగా వివరించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద వచ్చిన నిధులను సమర్ధంగా వినియోగించడంతోపాటు వాటికి సంబంధించిన బిల్లులను సంబంధిత వెబ్ సైట్ లో త్వరగా అప్లోడ్ చేయాలన్నారు. తద్వారా రెండో విడత నిధులు వచ్చేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఈ అప్లోడ్ ప్రక్రియను రెండు వారాల్లోగా పూర్తి చేయాలని చెప్పారు. బలహీనవర్గాల ఆవాస ప్రాంతాలలో త్రాగునీరు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ దిశగా ఎంపీడీవోలు మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ అనుపమ, డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా బిసి సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, డీఈవో రేణుక, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. నాగేశ్వరరావు, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ. రవి నాయక్, పంచాయతీరాజ్ ఎస్.ఈ. అశోక్, డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి పద్మ సునంద, వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



## హెల్మెట్ తప్పనిసరి

### ఎస్.ఐ శ్రీకాంత్



**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 10**

ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షించుకోవాలని ఎస్.ఐ శ్రీకాంత్ సూచించారు. చిన్నారికట్ల జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై ఎస్.ఐ శ్రీకాంత్ అవగాహన కల్పించారు. రహదారి ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే ప్రమాదాల సమయంలో తీవ్ర గాయాలయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. తమ భద్రతతో పాటు కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు.

## ఘనంగా బాదం మాధవరెడ్డి జన్మదిన వేడుకలులి

### హాజరైన పలువురు ప్రముఖులు, మండల టిడిపి నాయకులు

### ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ పాత్రికేయులు చిరు సత్కారం





**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 10**

మండల కేంద్రమైన సంతమాగులూరులో సోమవారం సామాజికవేత్త బాదం మాధవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు, నాయకులు మండల టిడిపి అధ్యక్షులు చేవూరు వాసురెడ్డి, భారీ సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాదం మాధవరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవలో తనకంటూ ఒక గుర్తింపు ఉందని అన్నారు. దర్శి, అద్దంకి నియోజకవర్గాల్లో మౌమిత ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో నీటి కొరత లేకుండా మంచినీటి సదుపాయం అందించారు. పలువురి ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారిని తనదైన శైలిలో ఆర్థిక భరోసా అందించారన్నారు. ప్రజలకు సేవ చేయటం నాకెంతో ఆనందంగా ఉందని, రానున్న రోజుల్లో రాజకీయాల్లో అడుగుపెట్టి విశేష సేవలు అందించడంలో నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అభిమానులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకల కేకు కట్ చేసి, గజమాలతో సత్కరించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలపడం మనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గడ్డం నాగిరెడ్డి, మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సన్నెబోయిన గురుయాదవ్, మాజీ ఎంపీపీ సన్నె బోయిన ఏడుకొండలు, మండల వైసీపీ నాయకులు గడ్డం సుబ్బారెడ్డి, గడ్డం నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ పాత్రికేయులు చిరు సత్కారంలి**

మౌమిత ఫౌండేషన్ చైర్మన్ బాదం మాధవరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ పాత్రికేయులు అధ్యక్షులు అంగలకుదిటి కోటేశ్వరరావు, కుమ్మెత అంజిరెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, పూలమాలవేసి,శాలువాతో సత్కరించారు. అనంతరం పాత్రికేయులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా వారు కృషి చేస్తామన్నారు. మండలంలోని పాత్రికేయులకు నా వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుర్రాల రామ్మోహన్, కార్యదర్శి షేక్ నాగూర్ వలి, సభ్యులు షేక్ ఖాదర్ మస్తాన్, దూళిపాళ్ళ చంద్రశేఖర్, కంబంపాటి వినోద్ కుమార్, తమ్మిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం కావాలి

### - జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ కే. వెంకటేశ్వరరావు

### ఆరోగ్య కరదీపిక, ఐఇసి కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 10**

ప్రజల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించడం, అపోహలు, వివక్షను తొలగించడం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన "ఆరోగ్య కరదీపిక", హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహన మనందరి బాధ్యత అనే సందేశంతో కూడిన కరపత్రాలు, ఆరోగ్య సమాచారానికి సంబంధించిన క్యూ ఆర్ కోడ్ కరపత్రాలను సోమవారం ప్రకాశం భవన్‌లోని పి.జె.ఆర్. సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి రాజా బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ కే. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ, చికిత్స, సంరక్షణ రంగాల్లో గత కొన్ని దశాబ్దాలుగా సాధించిన పురోగతి ప్రశంసనీయమన్నారు. హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, శాస్త్రీయమైన, సరైన అవగాహన కల్పించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని మరింత నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా లెప్రసీ, టీబీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ జి. బాలాజీ మాట్లాడుతూ, ఆగస్టు 12 అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా లెప్రసీ, టీబీ, ఎయిడ్స్ నియంత్రణ విభాగం, జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు రెండు నెలలపాటు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు హెచ్ఐవీ/ఎయిడ్స్, లైంగికంగా సంక్రమించే వ్యాధులు, వాటి నివారణ, హెచ్ఐవీ పరీక్షలు, చికిత్స, సంరక్షణ, అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలు తదితర అంశాలపై కరపత్రాలు, ఆరోగ్య కరదీపిక, ఇతర సమాచార, విద్యా, కమ్యూనికేషన్, సామగ్రి ద్వారా అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో ప్రకాశం జిల్లాతో పాటు రాష్ట్రంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై పూర్తి అవగాహన కలిగిన, అపోహలు, వివక్ష లేని ఆరోగ్యకరమైన సమాజాన్ని




నిర్మించడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని డాక్టర్ బాలాజీ తెలిపారు. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా లెప్రసీ, టీబీ అండ్ ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ జి. బాలాజీ, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి. సాగర్,సిఎస్ఓ ఎస్. సాయి, జిఆర్ఓ,సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు ఎస్.కె. పీర్ బాషా, వెంకటేశ్వర్లు, లింక్ వర్కర్స్ స్కీం జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. సత్యానంద్





**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 10**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎ. సత్యానంద్ అన్నారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం ఒంగోలులోని దోనేపూడి రాఘవయ్య మునిసిపల్ హైస్కూల్ నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎ. సత్యానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్లను పెంచడం, నీటిని పొదుపుగా వినియోగించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి చర్యల ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకుని, తమ కుటుంబ సభ్యులు, సమాజంలోని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. సత్యానంద్, తాత్కాలిక జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్. రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు తదితరులు పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, వాటి సంరక్షణకు విద్యార్థులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి సమీక్ష సమావేశం

**గుంటూరు పొగాకు బోర్డు కార్యాలయంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 10**

గుంటూరు పొగాకు బోర్డు కార్యాలయంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తో పాటు సంబంధిత శాఖల మంత్రులు, వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు, ఇంచార్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొగాకు రైతుల సమస్యలు, రైతుల వద్ద మిగిలి ఉన్న పొగాకు కొనుగోలు, ధరల నిర్ణయం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. పొగాకు రైతుల ప్రయోజనాలను కాపాడుతూ, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రులు తెలిపారు.

# నారాయణస్వామి ఆదాయం రూ. 2,24,583/- లు

**సి ఎస్ పురం, పెన్ పవర్**


జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.2,24,583/- లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిక్కెట్లు అమ్మకం ద్వారా జమ రూ. 69,310/- లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.29,940/- లు, శాశ్వత అన్నదాన పథకం నకు ద్వారా విరాళములు రూ,1,25,333/- లు వచ్చినట్లు తెలిపారు మార్కాపురం జిల్లా కనిగిరి మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన మార్తాల నరేష్ రెడ్డి ధర్మపత్ని మహేశ్వరి రూ,40,016- లు, మార్కాపురం జిల్లా బేస్తవారిపేట గ్రామమునకు చెందిన రెడ్డెం నవీన్ రెడ్డి సన్నాఫ్ నారాయణరెడ్డి ధర్మపత్ని సావిత్రి రూ.40,016 - లు ఇచ్చినట్లు తెలిపారు.

# కోటేశ్వర థియేటర్ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం!

**ఏళ్ల నాటి ఇబ్బందులకు చెక్ -కొత్త రోడ్డుతో మారిన కందుకూరు నడిబొడ్డు రూపురేఖలు**

**వాహనదారులు, ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవ**







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 10:**

ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా మారి, గుంతలు, ఇరుకైన మార్గాలు, నిరంతర ట్రాఫిక్ రద్దీతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించిన కందుకూరు కోటేశ్వర థియేటర్ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రహదారి అభివృద్ధి పనులు పూర్తికావడంతో ప్రస్తుతం ఈ మార్గం సరికొత్త రూపాన్ని సంతరించుకుంది. నూతన రహదారి నిర్మాణంతో వాహనదారులు, పాదచారులు ఊపిరి పీల్చుకునే పరిస్థితి ఏర్పడింది.కందుకూరు పట్టణానికి నడిబొడ్డున ఉన్న ఈ రహదారి ఎంతో కీలకమైనది. పట్టణంలోని ప్రధాన ప్రాంతాలను కలుపుతూ ఉండటంతో పాటు, ఈ మార్గంలో పలు సినిమా థియేటర్లు, వాణిజ్య సముదాయాలు, దుకాణాలు ఉండటంతో నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు, వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో గతంలో చిన్నపాటి రహదారి సమస్య సైతం పెద్ద ట్రాఫిక్ సమస్యగా మారేది.

**గుంతల రోడ్డుతో అవస్థలు ...**

గతంలో కోటేశ్వర థియేటర్ రోడ్డు పరిస్థితి దారుణంగా ఉండేదని స్థానికులు చెబుతున్నారు. రహదారి పలుచోట్ల గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో రహదారి పరిస్థితి అధ్వానంగా ఉండేదని పలువురు వాపోయేవారు.ఇక సినిమా థియేటర్లకు వచ్చే ప్రేక్షకులు, షాపింగ్ కు రైతు బజార్ కోసం కోసం వచ్చే ప్రజలు, స్థానికంగా నివసించే కుటుంబాలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ మార్గం మీదుగా నిత్యం రాకపోకలు సాగిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రంగా ఉండేది. ఇరుకైన రహదారిపై వాహనాల రాకపోకలు పెరగడంతో తరచూ ట్రాఫిక్ గందరగోళం ఏర్పడేది.

**కొత్త రోడ్డుతో కొత్త కళ...**

ప్రస్తుతం నూతన రహదారి నిర్మాణం పూర్తవడంతో కోటేశ్వర థియేటర్ రోడ్డు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. గతంలో ఇబ్బందులకు చిరునామాగా ఉన్న రహదారి ఇప్పుడు పట్టణానికి ఆకర్షణగా మారేలా కనిపిస్తోంది.

సుందరమైన రహదారి నిర్మాణం, మెరుగైన రాకపోకల సౌకర్యం, ఆహ్లాదకరమైన వాతావరణంతో ఈ ప్రాంతానికి కొత్త కళ వచ్చింది. రహదారి అభివృద్ధి వల్ల వాహనదారులకు ప్రయాణం సులభతరం కావడంతో పాటు, స్థానిక వ్యాపారులకు, థియేటర్లకు వచ్చే ప్రేక్షకులకు కూడా సౌకర్యం కలుగుతోంది.

**ప్రజల సమస్యకు పరిష్కారం....**

ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడంతో స్థానికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. పట్టణ అభివృద్ధిలో ప్రధాన రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని, కోటేశ్వర థియేటర్ రోడ్డు అభివృద్ధి అందుకు ఒక ఉదాహరణగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పట్టణంలో పెరుగుతున్న వాహనాల సంఖ్య, జనాభా, వాణిజ్య కార్యకలాపాలకు అనుగుణంగా రహదారులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**ఎమ్మెల్యే ఇంటూరి చొరవతో అభివృద్ధి పనులు...**

కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవతో ఈ రహదారి నిర్మాణం పూర్తికావడంతో ప్రజలకు మెరుగైన సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని స్థానిక నాయకులు, ప్రజలు పేర్కొంటున్నారు. పట్టణంలోని కీలక రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం అభినందనీయమని వారు అంటున్నారు. ఏళ్ల తరబడి సమస్యగా ఉన్న రహదారి కొత్త రూపు సంతరించుకోవడంతో కందుకూరు పట్టణ అభివృద్ధిలో మరో ముందడుగు పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజల రోజువారీ రాకపోకలకు అత్యంత కీలకమైన మార్గం అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ సమస్య కూడా కొంతమేర తగ్గే అవకాశం ఉంది.

**అభివృద్ధికి చిరునామాగా మారుతున్న కందుకూరు..**

కందుకూరు పట్టణంలో రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధి కొనసాగితే పట్టణ రూపురేఖలు మరింత మారే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కందుకూరు పట్టణంలో అన్ని వార్డుల్లో అవసరమైన చోట్ల సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణం వేగవంతంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చర్యలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే ఇంటూరి అభివృద్ధిపై చేస్తున్న చొరవ పై ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. నిన్నటి వరకు గుంతలు, రద్దీ, ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడిన కోటేశ్వర థియేటర్ రోడ్డు.. నేడు నూతన రహదారి హంగులతో సరికొత్త రూపాన్ని సంతరించుకోవడం పట్టణ ప్రజలకు ఉపశమనం కలిగిస్తోంది.ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం కొత్త రోడ్డుతో కొత్త ఆశలు అనే భావన ప్రస్తుతం కందుకూరు ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# కూటమి ప్రభుత్వంలో ఇంటింటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత నాది:ఎమ్మెల్యే**

**కూటమి ప్రభుత్వం - ప్రజాపక్షం -ఎన్నికలకు ముందు హామీ ఇచ్చాం, అమలు చేస్తున్నాం**

**అన్ని రంగాల్లో కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి -ఏలూరుపాడు ఎస్సీ కాలనీలో రెండేళ్ల ప్రగతిపై ఎమ్మెల్యే ఇంటూరి ప్రచారం**

**ఏలూరుపాడులో 43 లక్షలతో అభివృద్ధి, 3.13 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు అమలు: ఎమ్మెల్యే**





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 10:**

గత రెండేళ్లలో చేసిన అభివృద్ధి కంటే, రాబోయే మూడేళ్లలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున అభివృద్ధిని చూడబోతున్నారని, అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి,సంక్షేమం కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు మండలం ఏలూరుపాడు ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే ఇంటూరి సోమవారం సాయంత్రం పర్యటించారు. రెండేళ్ల ప్రగతిని వివరిస్తూ స్థానికులకు కరపత్రాలు పంచారు. ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం మా కూటమి ప్రభుత్వం అని అన్నారు. ముందు చూపున్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండటం మన అదృష్టం. ఈ రెండేళ్లలో చేసిన అభివృద్ధి కంటే, రాబోయే మూడేళ్లలో పెద్ద ఎత్తున అభివృద్ధిని చూడబోతున్నారన్నారు. ఈ ప్రాంత రూపురేఖలు మారబోతున్నాయని, అందుకు మీరంతా సహకరించాలన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తానని, అన్నీ రంగాలలో కందుకూరు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని మాట ఇస్తున్నాను అని నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని చెప్పిన నాగేశ్వరరావు, ఏలూరుపాడులో రెండేళ్లలో తల్లికి వందనం పథకం ద్వారా 176 మంది విద్యార్థులకు 52.8 లక్షలు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 287 మందికి 77.49 లక్షలు, ప్రతినెలా 132 మందికి 5.23 లక్షల విలువైన పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 18 పొదుపు గ్రూపులకు 64 లక్షల రుణాలు అందించామని, జి రామ్ జి పథకం ద్వారా 35 వేల పని దినాలు కల్పించి 95 లక్షల రూపాయలు ఖర్చు చేసామని నాగేశ్వరరావు అన్నారు. ఇంకా రోడ్లు, తాగునీటి పైపులైన్లు, స్మశానాల అభివృద్ధి, డంపింగ్ యార్డ్ పనులకు 12.37 లక్షల రూపాయలు వినియోగించినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. 21లక్షలతో సీసీ రోడ్లు నిర్మించడమే గాక, మంగలికుంట, వాయలచెరువులను 9.6 లక్షలతో అభివృద్ధి చేశామన్నారు. మొత్తంగా పంచాయతీలో 43 లక్షలతో అభివృద్ధి, 3.13 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామంలో వోల్టేజీ సమస్య తీవ్రంగా ఉందని, అంగన్వాడికి సొంత భవనం, ఇంకా సిసి రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. శాంతినగర్ ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, శాంతినగర్ లో స్మశానాలను అభివృద్ధి చేయాలని కోరారు. పెండింగ్ సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. వాటికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాయపాటి సుభాషిని, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామపార్టీ అధ్యక్షులు పర్రె రామారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గద్దగుంట శ్రీను, గద్దగుంట రామకృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు నిమ్మకాయల రమణయ్య, మాజీ సర్పంచ్ స్వర్ణ కొండయ్య, క్లస్టర్ ఇంచార్జిలు చిత్తూరి మల్లికార్జున, ఉమ్మనేని సుబ్బారావు, ఏఎంసి వైస్ చైర్మన్ పొట్టేళ్ల మురళి, తెలుగు మహిళ అధ్యక్షురాలు రమణమ్మ, యూనిట్ ఇంచార్జ్ పోలుగంగు కృష్ణ, నరాల మాలకొండారెడ్డి, వెంకటేశ్వర్లు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కళా రంగానికి క్రొత్త వెలుగు తెస్తాం

- జిల్లా కలెక్టర్ రాజాబాబు





**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 10**

ప్రకాశం జిల్లా తోపాటు ఒంగోలు నగరంలో కళా రంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా రంగభూమి కళాకారుల సంఘం, నగరంలోని వివిధ కళా సంస్థల ప్రతినిధులు, కళాకారులు జిల్లా కలెక్టర్ పి రాజా బాబు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలులో అన్ని వసతులతో కూడిన అతి పెద్ద ఆడిటోరియాన్ని జిల్లా కేంద్ర ఒంగోలు నగరంలో నిర్మించటానికి సిద్ధంగా ఉన్నట్లు, కళాకారుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న కళా వేడుకలలో స్థానిక కళాకారులకు ప్రాధాన్యత ఇస్తామని, వారితో కళా ప్రదర్శనలను ఏర్పాటు చేస్తానని కళాకారులకు ఏ సమస్యలు ఉన్నా నేరుగా నన్ను కలవాలని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. ముందుగా జిల్లా కలెక్టరేట్ ప్రకాశం భవనం ముందు అమరజీవి పొట్టి శ్రీరాములు వేషధారణతో అంగలకుర్తి ప్రసాద్ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పొదిలి బాల గురవయ్య, శ్రీ వీరాంజనేయ నాట్యమండలి కార్యదర్శి మాకా ఆంజనేయులు, ప్రకాశం జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్. సుకుమార్ ప్రస్తుత అధ్యక్షులు ఎస్ కే బాబు, ప్రకాశం జిల్లా మొదట గాయని మణి, ఏల్చూరి అనంతలక్ష్మి, మంద ప్రేమ కుమారు, పి. వెంకటేశ్వర్లు టి. చెన్నయ్య, కళా రంగ ప్రతినిధులు అంబటి కొండయ్య, గంగుల వెంకటేశ్వర్లు, ఎస్.కె మస్తాన్ బి, తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com